The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	GOLKONDA PATRIKA HYDERABAD, Dn.) THURSDAY 4-10-1934	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ భాద్రపద బ॥ ౧౩గురువారము ౨౯-౧౨-౧౩౪౩ ఫ. { సంచిక ౪౧

మా చిన్న కథ శకుంతల

ఆర్. దివాకరరావుగారు

ఆదివారము సెలవు దినము, సాయంసమయము శాకుంతల తనయింటి గుమ్మములో నిలువబడి కరుణాకటాక్షములతో గూడిన దృష్టిని తదితరులపై ప్రసాదించుచుండెను. భానుడస్తమించుచున్నాడు. అత్యంత సౌందర్యాతిశయములు కల్గి న శకుంతల రమణీరూపమ్మున్న దేవతయనుట ప్రమాదము కాదు. శకుంతల ప్రేమానురాగములవలన సుబ్బారావుగారివంటి అమాంబాపులు సర్వసంగ పరిత్యాగులయ్యె. డబ్బులేని దాసరియని యూహింపబడుచున్నారు. హోటలు పెట్టుకొని జీవనము గడుపుట విధియయ్యె. అట్టితరి వెంకట మదనమోహన రంగారావును నామమును జనులు సంక్షిప్తపరచి రంగయ్యగారంచని పిలుచుచుండిరి. తల్వాని తలంపువలె రంగయ్యకు శాకుంతల దృష్టిలో బడుట మృత్యుదేవతను దర్శించినట్లయ్యెను. ఇంకను విద్య నభ్యసించుచునే యున్నారు. ఏమన రెండువేలు కాని మంచివట వాచాతుర్యములు కలవారు. తీవ్రవంశములో జనియించినను ముఖమండలము వికాసమున విక్రమాదిత్యుని బంటేది అట్టిశకుంతలను వీక్షించి యూరకుండగల్గువా? అతని పరిస్థితులన్నియు గాలిలో బడిన ఎలుక వలె నున్నవి. అతడు కృతయుగపు వాడయ్యెను, తర్వాత యమున యూరకుండి రెండవదినము మరల నావీధికేవచ్చెను.

శకుంతల వీధి గుమ్మములో నిలువబడియున్నది. భానువికిరణము లంతకంతకు దగ్గుచున్నవి. వీని అంతకంతకు వృద్ధియగుచున్నది, అట్టిశకుంతలయొక్క వికాసమును మీరెయూహించుడు. కాళిదాసు మహాకవి అభిజ్ఞాన శాకుంతలములోనైన వేలవర్ణించినట్లు వర్ణించలేడు కాబోలు. ఇట్లు రంగయ్యలో పమండ "అయ్యా అయ్యా" యని పిలచినట్లయ్యెను. రంగయ్య తత్సమయమున పరికించూచెను.

అవ్యక్తి

అయ్యా! అగండి.

రంగయ్య:—ఏమి.

వ్యక్తి:—మిమ్ము శకుంతలమ్మగారు పిలుచుకొని రమ్మన్నారు.

రంగ:—ఎశకుంతలమ్మగారు.

వ్య:—మా అమ్మగారు.

అంత రంగయ్య శాకుంతల యింటికరుదెంచెను. శకుంతల ఏమో ఐశ్వర్యముతోయుండు మన్నురాలై యున్నట్టుల రంగయ్యను జాడివటుల నటించెను. ఇంతలో బనిస్త్రీ "అమ్మ" వచ్చినారు అని చెప్పెను. అంత "శకుంతల ఓహో! దయచేసినారా? అనినంతమాత్రమున కోరికసఫలమయ్యె. జీవనము పవిత్రమయ్యె.

శకుంతల:—లోనికి దయచేయుండి మాపేరేమండి.

రం:—నాపేరు మదనమోహనరావు. చిత్తము.

అంత నతడిట్లు యున్నండి షణ్ణెటూరి నల్లిపమువలె ఇయింటిలో దగ్గరిరచిన పటములను బట్టి చిని జూచెను.

శ:—అవును. పిల్చియుంటిని. మీరేయూరండి?

రం.—కొత్తూరము లందరు. ప్రస్తుతము కళాశాలలో జదువుచున్నాను.

శ:—మిమ్ములను చూచినట్లు జ్ఞప్తికి వచ్చుచున్నది.

రం:—అంచు చిత్రమేమి? చూచియున్నారు గావున చూచుటను దప్పేమి

శ:—నాపిల్లవాడగు శ్యాముల రావునకు చదువుచెప్పుటకు దీరునా?

రం:—అందుల కాక్షేపమేమి! చెప్పెదను. చిత్తము సెలవేనా?

శ:—సరే మంచిది.

మదనమోహన రంగయ్యగారు ఆనందసాగరములో మునింగి బయలుదేరెను! తన అదృష్టమును దలంచుచు తానే నవ్వుచు యింటికరిగెను. మరునాటి యుదయమున తన దినకృత్యముల దీర్చుకొని శకుంతలగృహము కరిగెను. అంత నామె ద్వారములో నిలువబడి నిరీక్షించుచున్నది.

శ:—ఓహో మీరేనా!

సాయంసమయమున టీచింగ్ నిర్ణయించుకొని యుండుట సౌకర్యముగా నుండును.

రంగ;—అట్లే వచ్చెదను. అని మరలిపోయెను.

కళాశాలకు వెళ్లి సాయంసమయమున మరల శకుంతలను దర్శించెను.

శకు:—మేష్టారా! యని పిలువగనే యూబాలుడు పుస్తకముల దీసికొని ఉపాధ్యాయునియెదుట నిలువబడి నమస్కరించెను.

ఏదిరోయి! చదువు ఆరంభమయ్యెను. చేసినవను గాక అతిన లక్షణములన్నియు గుదిరెను. ప్రేమాంకుర మొగ్గలిల్లి చెట్టయ్యెను. ఆశ్చర్యమేమున్నది, సహవాస దోషం, గుణా భవింతు అనునట్లాయెను కొలమొక్క కీర్తిగానుండెను. ప్రపంచము పెక్కుమార్పులకు లోబడెను. మదనమోహన రంగయ్యగారు నవనాగరికత పంథమునకు సిద్ధమైరయ్యెను. ప్రేమసాగరమున మునింగి యానందసాగరమున దేలుచుండెను. కాలలనాటి క్షేత్రముల వెళ్ల కేగనమ్మి దోసిళ్లతో దబ్బు పోయుచుండెను కట్టుబట్టలు మిగిలినవి.. కాని శాకుంతల మాత్రము తృప్తిచెందదు. ఎంత సాహసించినను విద్యార్థితరమునకై బాధారపడియున్నారు; అకలన్నియు నిరాశలయినను ఉత్సాహమంతయు నిరుత్సాహముగ మారినను నైకసుపదగాంభీర్యము మాత్రము యడుగంటలేదు. చివరకు ఒక విద్యార్థియొద్ద మాడుమూనాణెములడిగి శకుంతలకిచ్చి సంతృప్తుడగును.

మహాశయా! ఏమి నవనాగరికతయొక్క చర్యలు శరీరారోగ్యములు క్షీణించుచున్నవి. నిందుల్లాబిల్లిని నిరసించుచు నపోన్మయుకరుగని తోనించిరోంచపైనది.

అప్పు అంతకంత కెక్కువగుచున్నది. అహో! అప్పులవారిచేత అవమానపడి అంతరించుటకంటె నాయువరుసుల వాతబడి నడియుటే మంచిది. అమవట్లు మదనమోహనరంగయ్య యిట్టి స్థితుల ఎన్నడనుభవించి యుండలేదు. అయిననువిధివలెను. కళాశాలను వదిలెను. చదువుసంధ్యలు తిరస్కరింపబడినవి. శరీరబలము మునుగంటినది. పశ్చాత్తాప మంతంతకు యెక్కువగుచున్నది. వ్యాసము పూర్తిగావచ్చినది. కేరవిద్యార్థి విపత్తుయను నాటకము కావలయునా? ఈ నాటకము చాలదా? గోచరముకదా? జీవనపరిస్థితులన్నియు బోధపడినవికదా! లాభమేమున్నది. ముందైనను తమ జీవనమును జక్కబెట్టుకొనుడు. దేశసేవకై, భాషసేవకై పాటుపడుడు. ప్రపంచములో గర్తార్థులగుటకు ప్రయత్నించుటయే ముఖ్యోద్దేశము.

జర్మనీకి ఇండియాబియ్యము ఎగుమతి తగ్గుట

హాంబర్గులో [జర్మని] ఇండియా ప్రభుత్వవర్తక ప్రతినిధిగనున్న ఎస్. ఏన్. గుప్తగారు ౧౯౩౩-౩౪ సంవత్సరపు యూరోపుఇండియా దేశములమధ్య వ్యాపార పరిస్థితులగూర్చి ప్రకటనయందు బియ్యముగూర్చి ఈదిగువరీతి వ్రాసిరి —

ఇండియా ఎగ్మతిచేయు బియ్యము యూరోపునకు దిగుమతి యగుట పోయిన రెండువత్సరములతో పోల్చిచూచిన చాలవరకు తగ్గిపోయినది. ఇండియా బియ్యము యూరోపునకు బదులు ఆసియా ఆఫ్రికాలకు ఎగుమతి యగుచున్నవి. ఇండియాకు లాభకరమగు యంశము వివాదాంశము. యూరోపుదేశీయులు ఇదివరకు చాలవరకు ఎక్కువధరకు కొనుచుండిరి. అందుచే ఇండియా ఎగ్మతి బియ్యమునకు ప్రపంచములో విలువ ఎక్కువగ నుండెడిది. ఆఫ్రికాలేక ఆసియాఖండమే కొనుచుండినచో నింతధర యుండెడిదికాదు.

ఈకారణముచేతనే, యూరోపుదేశములు నానాటికి ఇండియాబియ్యము దిగుమతులు తగ్గించుచున్నవని వినుట కెంతయు విచారనగును. ఇట్లింక కొంతకాలము కొనసాగినచో ముఖ్యముగ ఇండియా బియ్యము ధరయింకను తగ్గిపోవును.

హాలెండు ఇండియా బియ్యముకొను దేశములలో ముఖ్యమైనది. ఈదేశము నిరటికన్న పగము ముందటేటికన్న మూడువంతు ౧౯౩౩లో గైకొనెను. హాలెండు ప్రభుత్వము నాటు కొద్దిమాసములనుండి తమబియ్యపు మిల్లుపరిశ్రమికులకు తమదేశపు ఇతరపరకులను గైకొను నట్టి దేశములనుండివచ్చు బియ్యమునకే అభిమానము చూపవలసినదిగా ఒత్తిడికలుగజేయుచున్నారు. హాలెండు వాణిజ్యముగను ఇటీవచ్చు పద్ధతిననుసరించి అభివృద్ధిచేయవలెనో ఆదేశముతో ఇండియానుగల బియ్యపు వ్యాపారము నశించునని భయముగుచున్నది. ఇట్టి వాణిజ్యవిధానపు నాశ్యము శ్రద్ధగపరకించు మండలెను. యూరోపు దేశములు ఇంగ్లాండునాడ తమపరిశ్రమల వస్తువుల విక్రయమును అభివృద్ధిచేసుకొనుటకై వస్తుప్రతిఫల వ్యాపారపద్ధతులు క్రింపె న్పేటరి క్రొత్తఅనగా బార్టరుపద్ధతు లవలంబించుచున్నవి. ఇంగ్లాండుయిటీవల యూరోపులో వివిధదేశములతో ఇటీవల గావించుకొనిన వర్తకపుసంధులు యీపద్ధతినే అనుసరించి యున్నవి. ఎగుమతిలెక్కువగా గల్గినవస్తువుల వర్తకయారు కేము యూరోపునేశములు, ముడివస్తువులను పండించుదేశములతో నిట్టవస్తు ప్రతిఫల వ్యాపారపద్ధతి బడికలను జరిగినచో ప్రస్తుతపు ఇండియాబియ్యము వాణిజ్యమునకు చాలనష్టము రాగలదు. దీనినెదోర్కొను నేమిరొక్కనవలెనో యుండును.

జర్మనుబియ్యము దిగుమతులు

ఇదివరకు ఎక్కువగ గైకొనుచుండిన జర్మని ౧౯౩౩లో ఇండియాబియ్యము దిగుమతితగ్గించెను. తెల్లబియ్యము దిగుమతిమాత్రము హెచ్చెను. ఇదివరకు ౧౯౩౩లో ౪౫,౧౯౪౯ టన్నులు, ౧౯౩౨లో ౪౨,౧౫౫౫ టన్నులు, ౧౯౩౧లో ౪౦,౭౭౩ టన్నులు ఇండియానుండి దిగుమతియైనవి. ౧౯౩౩ సెప్టెంబరు–డిసెంబరు మాసములలో ౫,౩౦౪ టన్నులు తెల్లబియ్యము దిగుమతియైనవి. ౧౯౩౨ సం॥ ఆదేకాలమున ౧౯,౨౫౪ టన్నులు, ౧౯౩౧లో ౧౨,౦౧౦ టన్నులు వచ్చియుండెను. ౧౯౩౩ సం॥ ఆగష్టులో జర్మనుబియ్యము వ్యాపారముగుత్తదారులు, దిగుమతులసంఖ్యను నిర్ణయించుటచే నిట్లుతగ్గిపోయెను. తెల్లబియ్యము అదివరకే బాగుచేయబడి యున్నందున జర్మనీలో బియ్యపుమిల్లులకు పనియుండదనియు జర్మనుపనివాండ్రకు పని యుండదనియు యెంచిఅధికారులు దానిదిగుమతి నాటంకపరచుచున్నారు. మరియు జర్మనీలో పండునటువంటిగోధుమలు, ఉర్లగడ్డ జొన్నలు ధాన్యములు చాల మిగిలిపోవుచున్నందున జర్మనీలోబియ్యము వాడుక అధికారులచే నిరుత్సాహపరచబడుచున్నది. ఇతరదేశములు నుండి ఎక్కువతేలేసినందున జర్మని, యీసరకు బయటకేకము చేయజాలకున్నది. కానిజర్మను ప్రజలు పేదవారైనందున బియ్యము భుజించుటకు అలవాటుపడి యుండుటచే ఒకేసారిగా దిగుమతి నివారింపవలనుపడదు. ౧౯౩౩లో ఇటలీ, పయామ్ తెల్లబియ్యమును జర్మనీలోనికి దిగుమతిచేయుట యెక్కువయ్యెను కాని ౧౯౩౪ మొదటిభాగమున తగ్గిపోయెను.

చేబియ్యము

తెల్లబియ్యముకన్న చబియ్యముదిగుమతి జర్మనీలో హెచ్చుగ ౧౯౩౩లో మొత్తము ౩౦౩౯౪ టన్నుల చేబియ్యము దిగుమతి అంతకుముందు వత్సరముకన్న తగ్గిపోయెను. ఇండియానుండి ౧౯౩౩లో ౧౭౨౩౫ టన్నులు ౧౯౩౨లో ౨౧౯౪౪ టన్నులు దిగుమతియైనది. ౪౩,౭౧౪ టన్నులుతగ్గినది. దిచ్చిందరకు తగ్గినది కాని సయాముసరకు దిగుమతి గొచ్చినది. ఇటలీసరకు దిగుమతిగూడ బాగుగ హెచ్చినది. జర్మనుబియ్యపుదరలవలన, ఇటలీబియ్యము ఎగుమతికొరకు ౧౯౩౩ జూనులో ఒడంబడిక గావించుకొనుటయే యిందుకుకారణము. ఈఒడంబడిక ప్రకారము జర్మనీవారీనా ౭౦,౦౦౦ టన్నుల చబియ్యము ఇటలీనుండి గైకొనుట కంగీకరించెను. అందుచే ఇండియా చబియ్యము వ్యాపారమునకు చాలనష్టము రాగలదు. ఇదిగాక జర్మనీలో పశుగ్రాసమగు బియ్యముదిగుమతిపైన పన్నువిధించబడినది. ఇదిగూడ ఇండియాకునష్టమే.

ఇండియానుండి తౌడు దిగుమతిగూడ జర్మనుక్రొత్తపన్నులవలన తగ్గిపోయినది. ఇదివరకు ౫౭,౫౫౩ టన్నులుండినది ౧౨,౮౪౮ వరకుతగ్గెను ౧౯౩౪ మొదటి మూడునెలలలో ౩౯ టన్నులయ్యెను. స్వదేశమందలి పశుగ్రాసమును వినియోగించుకొనుటకై విదేశపుసరకు దిగుమతి జర్మనిలోను యూరోపు దేశములందుగూడ స్థిరముగ నుండగలదు.

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౩౪౩ ఫసలీ మెహారు నెల రెండవ పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండెనో క్రింద పట్టికవలన తెలియనగును. హాలీ రూపాయ ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి

జిల్లాలు	మొదటిరకపు బియ్యము	రెండవరకపు బియ్యము	మూడవరకపు బియ్యము	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్క జొన్నలు	ఉలవలు	ఉప్పు
హైదరాబాదు నగరము	9_8	.	.	8_0	12_0	12_0	..	...	9_8	9_0
వరంగల్లు	9_0	19_7	21_2	6_14	16_11	13_6	11_0	15_13	9_10	9_0
కరీంనగరు	10_3	19_0	20_11	8_3	14_10	..	.	13_7	10_11	9_0
ఆదిలాబాదు	8_0	16_7	18_2	7_10	18_10	..	.	12_10	12_5	8_2
మెదకు	9_7	16_5	20_12	9_3	11_8	13_0	16_0	10_0	10_10	8_10
నిజామాబాదు	10_9	17_9	18_15	9_0	12_12	...	.	13_0	11_14	8_11
మహబూబునగరు	9_0	21_0	28_11	6_8	14_15	14_0	21_7	..	8_8	7_10
నల్గొండ	10_1	22_0	24_8	6_14	17_5	17_7	.	18_8	11_8	9_3
ఔరంగాబాదు	7_0	..	.	10_4	15_12	12_12	4_0	16_0	11_15	9_4
బీడు	6_13		15_0	9_4	17_8	13_11	..	..	12_3	8_4
నాందేడు	8_[illegible]	13_11	17_6	9_0	12_3	11_0	.		11_	7_15
పర్బణి	7_14	... .	18_5	9_11	15_9	9_11	.	...	12_10	9_6
గుల్బర్గా	7_3	20_0	15_5	7_13	14_11	12_13	20_0	..	8_10	8_7
ఉస్మానాబాదు	7_13	....	..	[illegible] 8	14_14	14_8	...	.	12_2	9_2
రాయచూరు	[illegible]_0	12_12	14_4	7_7	13_11	12_13	.	..	7_8	7_11
బీదరు	8_4	12_0	14_8	10_5	4_15	14_0	...	...	11_10	8_6

జాబులు

నిజాంరాష్ట్ర తృతీయాంధ్రమహాసభా ప్రతికూలురకు విజ్ఞప్తి

మహోన్నతవహించిన నిజాంరాష్ట్ర ప్రభుత్వమునుండి తృతీయాంధ్రమహాసభ జరుపుకొనుటకు మూడుసంవత్సరంలు ప్రయత్నించగా అజ్ఞలభించినందుకు ప్రభుత్వమువారు కృతజ్ఞులు యీ ఆంధ్రమహాసభా వరంగల్ జిల్లా ఖమ్మం తాలూకా ప్రధాన స్థానమందు జరుపుటకు ప్రజాహిత సమితివారు ఆహ్వానసంఘము మేర్పాటుచేసి కృషిసల్పుచు కొంత చందాకూడ ప్రోగుచేసిరి కేంద్రసంఘమువారు కూడ ఖమ్మంమెట్టులోనె జర్పుదగునని తీర్మానించుకొనిరి? ఖమ్మంమెట్టులో సభజరుగుటకు కొందరు ప్రతికూలుర పార్టీవారు గోలకొండపత్రికకు తమ ప్రాతికూల్యతను తెలిపుచ్చుచు ఒక లేఖ వ్రాసినట్లు చదివియుండు ఖమ్మంమెట్టు ఆంధ్రులు యీవిధముగా ప్రతికూలతి జూపువారని స్వప్నమందైనను అనుకొనలేదు అయినను దేశదురదృష్టమువల్లనే వారికి యీకోర్కె ఉదయించినదికాబోలు. ఖమ్మంమెట్టునీరమందేమి విజ్ఞానమందేమి ఇతరబస్తీలకు తీసిపోనెరదు అట్టివారికి ప్రతికూల భావములు కలుగుటకు మిక్కిలి విచారము ఆంధ్రమహాసభ జరుగవచ్చుననియు, అందేమిదోషము లేదనియు, వర్ణసంకరము జేయునది కాదనియు యీక్రింద ప్రకటించినవాక్యములను పాటింపగోరెదను.

ఆంధ్రమహాసభా ప్రతికూలులారా ఆంధ్రమునకైన నిజాంరాష్ట్రములో సుమారు ౯ జిల్లాలున్నవి తెలుగుజిల్లాలవారందరు ఆంధ్రులే ఆంధ్రులయొక్క అభివృద్ధికొరకే గత ౫ సంవత్సరములను డి ఆంధ్రమహాసభలు జరుగుచువచ్చినవి కాని మన్య ప్రభుత్వాజ్ఞ లభించనందున మూడేండ్లక్రిందట జరుగవలసిన సభ ఆగిపోయెను అవకాశము లభించినప్పుడు ఇట్టిసభ జరుపుకొనుటకు ఆంధ్రులందరు కలసి కృషిచేయుటకు బదులు ప్రతికూలుర భావములు తెలుపుచ్చుచు, ఈసభ పూర్వాచార పద్ధతులకు విరుద్ధమనియు, సాంఘిక విప్లవము కలుగజేయుననియు, వర్ణసాంకర్యము కలుగుననియు కొన్ని అవ్యక్త భావములతో ప్రతికూలత చూపుట ౨౫ లక్షల ఆంధ్రులను వంచించుటయే యగును ఇదివరకె మన ఆంధ్రులు విజ్ఞాన శూన్యులై పరదేశ ప్రపంచజ్ఞాన మిసుమంతయైన లేక స్వాభిమానులై దౌర్భాగ్యులవలె బాహ్య పరిస్థితులు తెలిసికొనక విద్యాగంధ వివర్జితులై ఆంధ్రత్వము మారుగా అంధత్వము అలవరచుకొని అవ్యక్త భావములు తెలుపుచ్చుట దేశ దురదృష్టమునకు తప్పను, మనతోడి యాంధ్రులు భాషయందేమి, త్యాగమందేమి, వ్యవహార జ్ఞానమందేమి మనకన్న ముందంజవేయుచు నెట్లు మెలగుచున్నారో ఇంచుకయైన పరికింపక తాబట్టిన కుందేటికి మూడే కాళ్ళన్నట్లు లేనిపోని వాదోపవాదములు ప్రజ్వలింపజేసి సభ నిర్వహణకు ప్రాతికూల్యము చూపుటవలన నేమిలాభము!

ఖమ్మం ప్రతికూలురకు ఆంధ్రమహాసభా ఉద్దేశ్యమే తెలియదు ఆంధ్రసభ వర్ణసంకరము జేయుటకు గాదు ఆంధ్రుల అభివృద్ధికొరకేనని గుర్తించుట మంచిది నిజముగా ఆంధ్రమహాసభా వుద్దేశమేమిటంటే సాంఘిక, నైతిక, వైజ్ఞానిక విషయాభివృద్ధికొరకే ఇట్టిసభలు పాటుపడుచుండును తెలియనివారు తెలియవట్లుండక లేనిపోని వాదనలు, తార్కాణములు, చెప్పుచు సభను జరుపకుండా చేయవలయునని ప్రయత్నించుటవలన ఆంధ్రత్వము నకుబదులు అంధత్వమే సిద్ధించును. కాబట్టి మీప్రాతికూల్యత వెంటనే విరమించవలయును లేనియెడల తోడియాంధ్రులయందర పిచ్చి దలవంచుకొనవలసి యుండును

ఇట్లు
చావా వీరభద్ర చౌదరి

అమూల్య పుష్పము

శ్రీమదాంధ్ర సోదర సోదరీమణులకొక విజ్ఞప్తి

ఆర్యమహాశయులారా! దీపావళిపుష్పమను గోలకొండకవుల సంచిక మహోన్నతి నొందిన భాగ్యనగరేతర దేశములందంతటను విద్యాశిరోమణులకెల్లర కత్యంతసంతోషాలముగా వినిపించున్నయది ఇచ్చట ఆంధ్రకవులేపూజ్యులను సభ్యప్రాయమును కడు సాహసముతో వెల్లడించిన అప్రాజ్ఞనిష్పాదము నైర్మల్యమును వారిఐద్యానిపుణత్వమును వర్ణింపనలవిగాద య్యె మరా గోలకొండపత్రికా సంపాదకులు ఈ విషయమును వెక్కుకవుల్లోని శ్రీమతి మతల్లిని హెచ్చరించుటకు [illegible] నిజాంరాష్ట్రమందలి ప్రతి సంస్కృతాంధ్ర [illegible]నటను పైఅమూల్యపుష్పమును పత్రికాముఖమున ప్రకటింపజేసి అందువచ్చువెక్కు[illegible] వివిధకవితలను [illegible]చేసి కొంతసంచికయందు మ్ముద్రణము గావించి దీపావళి పుష్పమను పేరిడ, అఖిలదేశములందంతటను వ్యాపింపజేయుటకు చేయుకృషి అమూల్యము ఇదిపూర్తికీయు సంఖ్యాకిరణముగ కవీశ్వర సమూహములలో శాశ్వత గౌరవనామముల నైనను వినిచూచియు నెఱుగయు ఇట్టిది గోలకొండపత్రికాసంపాదకులు ఈ యుద్యమమున నెక్కువశ్రద్ధ వహించినారనుట గదా? ఈకవీశ్వరుల నామములున్న వారివారి విద్యానిపుణత్వమున్ను పై అమూల్యపుష్పమున వెల్లడగుటకు అవకాశము కలుగుచున్నది కావున గోలకొండపత్రికా సంపాదకులకృషిని ఎంతశ్లాఘించినను తక్కువయే శ్రీరాములువీరికి సర్వవిధముల తోడ్పడి గోలకొండపత్రికాలయమును ఆచంద్రతారకస్థాయిగా అభివృద్ధిగావించుగాక

ఇట్లు
బాలకవి జూజాలవాసుదేవశర్మ
గోపాలపేట సంస్థానము
రామచంద్రకవి శతావధాని
గోపాలపేట సంస్థాన విద్వాన్.

పాయఖానాకై శివాలయములో టీను రేకులు

భువనగిరిలో వ్యాపారము స్తంభించుట

పరులకు బాధ్యులుగాని పురపాలకులు

[స్వకీయ విలేఖరి]

భువనగిరి, ౨౫-౧౦-౧౯౩౭ —

ఇచ్చటి పురపాలకసంఘమందు ప్రజలచే ఎన్నుకొనబడిన సభ్యులొక్కరైనను లేరు అందు ఎవరెవరు సభ్యులుగానున్నది గూడ ప్రజలకు బొత్తిగా తెలియదు సభలు ఎప్పుడెప్పుడు జరుగునదియు అందులో ఏయే విషయములు తీర్మానింపబడునదియును ఎవరికి తెలియదు అధికారవ్యాపము వ్యాపించియున్నప్పుడు ఆయ్యో! ఇంతఅన్యాయమాయని లబలబ మొత్తుకొనుచుందురు పేరుపములనుబట్టి చూచిన సభ్యులలో హిందువులుగాని గ్రామముయొక్క స్థితిగతులను సరిగా గుర్తెరిగినవారు గాని లేరనితోచుచున్నది ఏలన సర్కారీ పాయిఖానాలు లేనిదై బస్తీ పెద్దదగుటచే గ్రామస్థులకు చాలఇబ్బందిగనున్నదని ప్రజలందరుగలసి అవ్వల్ తాలూక్దారుగారికి అర్జీయిచ్చిరి దానిపైఅరు పాయఖానాలకు మంజూరియాయెనట. రెండు పాయఖానాలు గ్రామమునకు ఉత్తరదక్షిణముల చివరను చాలదూరమందు కట్టించిరి అందునుగుదొడ్లలోపలికి జనసామాన్యము అసలేవెళ్ళరు గ్రామములో అనేకవిశాలమైన పెరడులుండినను పురాతనశివాలయమును జంగమయ్య మఠమును పాయఖానాలకు తగినస్థలములుగా నేర్పాటుచేసి టీను రేకులు తెప్పి పనివేసిరి ఇదెక్కడిఅన్యాయమని తహసీల్ దార్ గారివద్దకువెళ్లి ప్రజలంగరు మొరబెట్టవారు మున్సిపాలిటీ తాలూక్దారుగారితో ఆలోచనచేసెదము అంతవరకు పనిఆగియుండునని సెలవిచ్చిరి సర్కారువారి పెద్దపాఖానాకు ఉత్తరదక్షిణపు వైపుల విశాలమైన వరిమళ్లున్నవి ఉదయమునలేచి లోకల్ ఫండువారవైన కుశైపువచ్చిచూచినచో తెలియును వందలకొలది స్త్రీలు పురుషులు ఏమాత్రము యిరుగులేని బయళ్లలో మలవిసర్జనకు గూర్చొనియుండుట కానవచ్చును వచ్చిపోవుమనుష్యులజూచి స్త్రీలు మాటిమాటికి లేచి నిలుచుచుందురు. ఇట్లుబహిరంగముగా కూర్చొనుటలో మహమ్మదీయులు లేరు నిజముగా గ్రామముయొక్క హితమునుగోరువారలైన — సంఘమునందు సభ్యులుగనున్నచో ఇదేస్థలమును ఖరీదుచేసి ఈ చోటపాయఖానాలు పెట్టించుటకై ప్రయత్నము చేసియుందురుగదా

ఘుర్ పట్టీ, రోషిణీపట్టీల వినియోగము

ఈ గ్రామమునందు ఘుర్ పట్టీరోషిణీపట్టీకలసి సాలానా నాలుగువేలరూపాయలకు పైగా వసూలగుచు కొన్నిబకాయలుండగా ఈసారారంభమునందు తహసీలు డివిజన్లలోని పేగేదార్లందరకు ఇల్లిల్లుతిరిగి, కఠినముగావసూలువేసిరి, ఇంకను బండ్లపైన మోటర్లపైన వేయుపన్నులు — సంవత్సరము రూ ౧౫౦౦౦ లకు హర్రాజుచేసిరి ఈపైకమంతయు నేమిచేయుదురో ఎవరికిని తెలియదు ఏవో కొన్నిమసీదులు కట్టించుటకు దర్గాలమరమ్మతులకు ఉరుసుకరించియు కొంతధనము వెచ్చింపబడుచున్నదనిమాత్రము తెలియుచున్నది కాని ధర్మశాలలు, గ్రంథాలయములు ఆరోగ్యముతోనే మాత్రము సహాయమునుబొందుటలేదు

నెత్తిమీదిమూటలకుపన్ను

టోల్ టాక్సువిషయములో ప్రజలకు చాలచిక్కులున్నవి బైలుకడ్డీపోపులకు కూరగాయలగంపలకు నెత్తిమీదిమూటలకుగూడ పన్నుతీసుకొనుచున్నారట, ప్రతినిత్యము బండికొకటింటింకి ఆ అణాల టాక్సు పూర్వమునుండియుండెను ఇపుడు ౪ అణాలుగా హెచ్చించిరి గంజులోనికివెళ్లిన ౫ అణాలు. దీనిచే రైతులకు వ్యాపారస్థులకు చాలకష్టముగానున్నది నిన్నటికోజున గంజులోనివర్తకులందరు అవ్వల్ తాలుకదార్ గారివద్దకు మొరపెట్టుకొనుటకుబోయిరి అచ్చటినుండి సూబేదారు గారివద్దకు అచ్చటినుండి హైదరాబాదు హైకోర్టుకు వెళ్లి ౪ రోజులనుండి ఎక్కడిబండ్లు అక్కడనేఆగిపోయి, వ్యాపారమంతయు స్తంభించిపోయినది అమాలీలు, కూలివాండ్లు లేక అల్లాడిపోవుచున్నారు ఇకముందేమిగానున్నదో దైవమునకెరుక

తృతీయాంధ్ర మహాసభ

ఆహ్వాన సంఘముయొక్క విరాళములు

		రు.
ఇదివరకు ప్రకటింపబడినవి		౫౩౧
మంద్రాజుపల్లి [గిరు.]		
శ్రీయుత తోట వెంకయ్యగారు		౨
,, రామినారాయణగారు		౧
,, తాటికొండ కనకయ్యగారు		౧
,, నెల్లూరి వెంకయ్యగారు		౧
సురిదేపల్లి (ఖ రం)		
,, నారపరాజు హనుమంత నరసింహారావుగారుదేశముఖ		
,, కత్తెరంచిన కృష్ణారెడ్డిగారు	–	
,, గడిపుడి కోటయ్యగారు	–	
,, పాలడుగు వెంకటరామయ్యగారు	–	౪౦
,, శిరిపురపు శివరామయ్యగారు	–	
,, గడిపుడి రంగయ్యగారు	–	
,, కొండపల్లి రంగారావుగారు	–	
మొత్తం రు.		౭౧౬

ధాన్య వాగ్దానములు

మంద్రాజుపల్లి

మ రా శ్రీకోమరగిరి వేంకటరంగారావు దేశపాండ్యా జమీందారు	పంపును వడ్లు ౨౦
,, కోదాటి శ్రీనివాసరావుగారు దేశపాండ్యా	,, ,, ౨౦
,, కొమ్మరాజు చిదంబరశాస్త్రిగారు	బస్తాలు వడ్లు
,, వంగవీటి అప్పయ్యగారు	నలభైమానికల వడ్లు ౮౪

మొత్తం పుట్టిమానికల పై ౫ రకాల వడ్లు

మొం రూ ౭౭౫

గ్రామస్థులు ఆంధ్రమహాసభకు సహాయము చేసిన మాపు మన్న ఉత్సాహము ప్రశంసనీయము. పైవాగ్దానములు కృతజ్ఞతాపూర్వకముగ స్వీకరించుచున్నాము.

ఈ వేంకటరామారావు
క వేంకటకిషన్ రావు
కార్యదర్శులు

ప్రసాదమడిగిన హరిజనునికి దెబ్బలు!

హరిజన గణపతి మహోత్సవములో సనాతనుల తుంటరితనములు

(ఒక విలేఖరి)

నిజామాబాదు, ౨౫—౧౨—౪౩

నిజామాబాదులో హరిజనులు లెక్కకు మించియున్నారు. వీరిని సనాతన ధార్మికులు దేవాలయములలో రానివ్వరను విషయము క్రొత్తది కాదు. పోయినసంవత్సరము శ్రీయుత గంగారెడ్డి (పోలీసుపటేలు) గారి గృహమందు గణపతిస్థాపన అయ్యి, హరిజనుల భజనలు మరియు ఉపన్యాసములు జరిగెను. ఈసంవత్సరము శ్రీయుత వి. యన్. ఆచార్యగారు ఫోటోగ్రాఫర్ గారి గృహమందు గణపతిస్థాపనము చేయబడి, విద్యుద్దీపములచే అలంకారము చేయబడెను. ప్రతిరోజు ఉపన్యాసములు, మరియు హరిజనబాలురచే భజనలు చేయించబడెను. కడ గుడు బాలురకు, ప్రతిబాలునికి ౧౦ కప్పులు, ౧ కమీజు, ౧ టోపీ ఖద్దరుని కుట్టించబడినవి. అనంత చతుర్దశి రోజు యుమాతు రథమందు హరిజనులు బాలురబాలికలు వృద్ధులు మొదలగువారికి కర్పూర హారతు మొదలగునావితో విందు చేయబడినది. అనంతము రోజున ఊరేగింపుచే యునిశ్చయించితిమి కాని సనాతన ధార్మికుల ద్వేషమువలన కొనసాగినదికాదు. పోలీసువారు మాంసాహారవారి అనుమతిలేనిది వీలులేదనిరి. అనుమతికొరకు ప్రయత్నించ వ్యవధి లేకపోయినది. శ్రీయుత వి. యన్. ఆచార్యులు గారు తమ స్వంతఖర్చులతో గృహమునందు లోపలవెలుపల విద్యుద్దీపములు వెలిగించుచుండిరి. కొందరు సనాతనులు హరిజనోద్ధరణ సహించలేక కొందరు అట్టి విద్యుద్దీపములు సీరియల్ యొక్క [illegible] [illegible] జామునుండి వేరే ప్రయత్నములచే విద్యుద్దీపముల ఏర్పాటు చేయించిరి. ఇక్కడి హరిజనులను యింటిమందు వారికి సాయపడువారు బహులు దేవ తెగ కృషి చేయుచున్నారు. హరిజనులుంచినది అనంత చతుర్దశి (౧౪-౧-౪౩) రోజు హరిజనబాలురచే భజనలు చేయించుచు, సనాతన ధార్మికుల గణపతులతో ఊరేగింపుసమయమున మందిరమునకు పోయిరి. గ్రామాంతరమున నదీ ప్రవేశించినతర్వాత సనాతనులు వారివెంబడి వచ్చి ప్రసాదములు స్వీకరించు సమయమున హరిజన బాలుడొకడు వారిని సమీపించి ప్రసాదము పై భిక్షపెట్టుచు చాచి యంతనే అంతలో [illegible] దరు హాహాకారాదులు, వాడు పరుగెత్తుచుండ వెంటనంటి కొట్టిరి. పోలీసువారు అపవేవి కొరకొ వారిపై నేమిచర్య జరిపినట్లుగా తెలుపబడలేదు. ఇప్పటికి మనహిందూసోదరులు యిట్టి భేదములను దరిగింపలేరు వీరి మూర్ఖత్వము చెప్పవలయునా? వారు ఊరేగింపుచే యువప్పుడు యిందరి బొజావాయించువారు మాదిగవారేకదా. వారిని తగులుచునే యుండిరి. అప్పుడువీరు —ంటులనేటు తీసినచిం! ఇట్టి మూర్ఖతను తొలగించుటకు చాల కృషి చేయవలసి యున్నది

—

నీలగిరి సంస్కృత పాఠశాల

—

నల్లగొండ, ౨౫—౧౦—౧౯౪౩ ఖ

నేటికి నాల్గు సంవత్సరముల క్రింద అపూర్వమైన వ్రతమైనను యీనాటికి గ్రామమునందు మాతృభాష గ్రంథాలు [illegible] సంస్కృతము [illegible] గాను మంచి .. (తల్లి తో [illegible] దైవసాక్షి) సంస్కృత భాషాభిమానులు వాదిరాజ గారి స్మారకము మొదలగువారు [illegible] నేటి వైభవము మాయందరి భావిసుకృతము,

శ్రీయుతులగు పులిజాల వెంకటరంగారావుగారు (న్యాయవాదులు),

„ వెదిర గోపాలరెడ్డిగారు (న్యాయవాదులు),

„ యేపెపెల్ ప్రపంచాచార్యులు దొరవారు,

„ దోమలపెల్లి యాదగిరి వురావు,

„ ప కీం [illegible] వెంకటరామయ్యగారలు,

మొదలగువారు యీమహనీయుల ప్రశంసార్హుల పోషకులు సంస్కృత భాషాభిమానము తీవ్రమైయున్నవారలని గట్టిగ యిందు [illegible] [illegible] శ్రీకాముఖమున ప్రతిష్ఠాపించినారు వారి మనసు మమ్ము పాసము మండి భాషాభివృద్ధి కై శ్రమ పడి బోధక సమూహాన్ని యొనర్చి [illegible] [illegible] వినుడు, నగరములో సర్వశక్తులతో [illegible] యొక్క మానసమునకు దోహదంబొసంగ, రంగరావు గారు కీలు హైకోర్టుగారు, కొన్నటి [illegible] జనసమాజమునకు భియుండు, సర్వమైన బాలుర విద్యా భాగ్యోదయము కొఱకు ననుపమానమైన యుపన్యాసమేఘమునుండి సంస్కృతి వాణీ విశేషమై తత్పరతత్పరభూతమైయున్న మా మానవ

క్షేత్రములయందు యొన్నటికీ లేని తెనుగుకుండ శ్రీగణాధిపతిముగ, వాగమృతధారలను కురిపించిరి. వెంటనే మహోత్సవమునకు, శ్రీ శంకరరావు శేగే వారు గారు యానందము వెల్లడించిరి. మేము ఎల్లరము కరతాళధ్వనులచే [illegible] వాదనములో సంగీ బ్రహ్మానందమున మునింగితిమి. అంతట ఈనెల ౫ తారీఖున మొదటితేదినుండి పాఠశాలను ప్రస్తుతము సంస్కృత పుస్తకభాండాగారమందు స్థాపించిరి. మాయుద్యమమునకు సాయపడ కోరవచ్చినప్పుడు ఆదివిధముగ సముద్రదలవణమ్ము నలుని పాక, అభించినట్లు [illegible] న్యాయముగా [illegible] దయచేసిన శ్రీ [illegible] కందాడై. నృసింహాచార్యులుగారిని యుపాధ్యాయులుగా నేర్పరచి యుచితముగా సంస్కృతవిద్యను గరపించుచున్నారు. ఉపాధ్యాయులవారు కృపయుగను శ్రీ హయగ్రీవస్వామి ప్రార్థనమూలముగా [illegible] పృథివీపతిని, అనుధర్మము చే శ్రీమహిమునతిశయించిన నిజాము ప్రభువు గారికి స్వస్తి మంగళాచరణమును శ్లోక త్రయము సంస్కృతమున రచించి ప్రతిరోజు విద్యారంభమందు, రాజభక్తి సూచకమైన యీతాయాత్రశ్లోకము తదేకనిష్ఠతో పఠించునట్లు మాచే గానము చేయించుచున్నారు. ఈశ్లోకములు ప్రత్యేకముగ వ్రాయబడినవి విద్యారంభమునాడు గురువుగారు మాయెదరిహృదయ కుసుమములు వికసింప, ప్రస్తుతవమునకు శ్రీ [illegible] చరణ సన్నిధిని (అనగా యెవరైన—|||—అంటే నన్నే పొం అనగా పిక్కొన్నారా అన్నమాట) అయినను సంస్కృతభాషాభజనమందు ఇతోధిక నిపుణులమగునటు ఉపన్యసించుము సందర్భానుసారముగా ఆశువుగా విరచించిన హృద్యమగు పద్యచంద్రికల క్రిందిదహరించుచున్నాను

సీ॥ జన్మనిస్తా జన్మ చంద్రకౌశికముయుం
          బెజెలు దేశములరవి యీకవి
     లక్ష్మితో విష్ణుడెల్లా లక్ష్యమా? చిటికలో
          కొండగల్లున మొరకో ధనము మాచి
     రాజనైశ కృతి ప్రాభవాంచిత వీరి
          విజయుడా నిస్తాంక భవ మెంచి
     అంటూ మా మిడివోలి నంతలో ఫలముంచు
          జాపాను సైన్యమ్ము పాఠశాలగాంచి

గీ॥ నెం యుమా తెంను సౌష్ఠవం బెరిగియుండగి
     నెను యుధియానస్థబ్దంబు గూడ పాపే
     సంస్కృతిసుధీపి కొరకు సౌపవంబు
     శే యీవినిగొనియాడె శిశువనంబు
     నస్తగించెదు గావితో నవగవరెనే?
          ఇట్లు ధరణితోట శ్రీవాసుని కార్యదర్శి,
               విద్యార్థిసంఘము నల్లగొండ.

—

పాపన్నపేట రాణీగారు

—

[ఒక విలేఖరి]

శ్రీభావనామసం॥ భాద్రపద బ॥ ౧ శుక్రవారమునకు సరియగు ౧౦-౯-౪౩ తారీఖున శ్రీ రాణీ వెంకటలక్ష్మమ్మ దేశాయి సర్వాయసంస్థాన్ మెదకు గారు వంశోద్ధారమునకు దత్తపుత్రునిగ స్వీకరించిన మా రో శ్రీ ౧ మచం ద్ర రెడ్డి గారు పత్రిప్రతి కరమైన మహాలయ శ్రాద్ధము గావించిరి. బ్రాహ్మణజనము విశేషముగ జేరెను శాస్త్రరీతిగ నీక శ్రద్ధతో జరిపి అభ్యాగత సత్కారము చక్కగ గావించిరి. ఇట్టిధర్మ సంస్థానము వృద్ధిబొందుట సర్వజన సంతోషకరమైనది వీరికిపరమేశ్వరుడు ఆయురారోగ్యము లొసగుగాక.

—

విఘ్నేశ్వరోత్సవము

—

(విలేఖరి)

ఆర్మూరు ఎల్లారెడ్డి ౨౩-౧౦-౧౯౪౩,—

సుమారు మూడు వారములనుండి వర్షములు లేకపోవుటచే క్షీణదశయందున్నవి పునాసపంటలు, ఇతర ధాన్యములు సమయమునకు వర్షములు లేక నష్టమైనవి దైవకృపవలన యే విధమైన వ్యాధులు లేవు

భాద్రపద శు॥ ౪ శుక్రవారము భాద్రపద శు॥ ౧౪ గురువారము వరకు శ్రీగణపతి నవరాత్రులు మహావైభవముగా జరిగినవి. ప్రతిరోజు ఉదయము తొమ్మిదిఘంటలకు శ్రీవిఘ్నేశ్వరపూజ, పదకొండు ఘంటలకు విపులభోజనములు సాయంత్రము మూడుఘంటలనుండి నాలుగుఘంటలవరకు పురాణము, ఆయిదు ఘంటలనుండి సాయంత్రము యొంతవరకు హరికథ. తదుపరి దినిశిపూజ:—ఈరీతి తొమ్మిదిరోజులు సత్కాలక్షేపకార్యక్రమములు జరిగినవి. తొమ్మిదవరోజు మహావైభవముతో విఘ్నేశ్వరుని ఊరేగింపు చేయబడెను. హరికథా కాలక్షేపములో శ్రీవల్లంభట్ల గుండయ్య గారు హరిబోధకములేగాక భక్తి రసపూరితములైన కథలు జెప్పుచు తమమధుర వాక్యామృతములో జనులను సంతృప్తి నొందజేసిరి. ప్రతిసంవత్సరము ఈఉత్సవములో మాతోపాటు కార్యనిర్వాహణములో పాల్గొను శ్రీయుత పసునూరు గుర్వయ్య గారు దివంగతులగుటచే మాకెంతయో విచారముగనున్నది

ఈఉత్సవము నిర్విఘ్నముగా జరుగ ప్రయత్నించి యొనరించిన శ్రీవెంకట నర్సింలరావు గారును, మరియు శ్రీయుత కిష్టారెడ్డి గారును శ్రీయుత చీలరాములుగారును, శ్రీయుత డీ రాజన్నగారును శ్రీయుత పసునూరు శిద్దయ్యగారును, శ్రీయుత పసునూరి రాజేశుగారును శ్రీయుత పల్లెర్ల భూమలింగము గారు మున్నగువారలు ఔదార్యస్వభావము ప్రశంసాపాత్రమైనది

—

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషానిలయము

—

కరుణానూరు (పాల్వంచసంస్థానము)

—

మా గ్రంథాలయ సముద్ధరణమునకై యీక్రింది ప్రముఖులు తమ గ్రంథసహాయము నొసంగినందులకు మాకృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాము —

శతావధాని శ్రీ దోమా వెంకటస్వామి గుప్త గారు,
శ్రీ గొమ్మూరి కాశీవిశ్వనాథం గారు, తెనాలి,
„ కల్లిపాటి వెంకటసుబ్బయ్య శాస్త్రి బి.ఏ. గారు తెనాలి
„ కోమ్మాజోస్యుల వెంకటరమణయ్య శర్మ గారు సాలూరు
„ నెలకల సుబ్బారెడ్డిగారు మార్టేరు
„ కె సీతారాంగారు, గుంటూరు
„ పండిత వేంద్యాల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గారు పిఠాపురం
„ కె. ఎ. రాజగోపాలరావుగారు హెచ్.పి.బి యుల్. డిస్ట్రిక్టు మున్సిఫ్, ఏలూరు
„ ప్రొఫెసర్ పింగళి లక్ష్మీకాంతం గారు ఎం. ఏ. వైజాగ్
„ కవిజనారాధ్య వి. రామసుబ్బరాయకవి గారు బి.ఏ. కొల్లాపురం
„ ఆంధ్రవిద్యా పీఠగోష్ఠి, బెజవాడ

శ్రీజటప్రోలు సంస్థానమునందలి కొల్లాపుర వాస్తవ్యులు శ్రీయుత వి. రామసుబ్బరాయకవి బి.ఏ. గారు మాపునః ప్రయత్నముల నాలకించి మాయుద్యమమును ప్రశంసించుచు తమశ్లేషాలతా కవితాసంఘమువారు ప్రకటించిన గ్రంథములన్నిటిని అలంకరింప జేసినందుల కెంతయు కృతజ్ఞులము.

ఈమధ్య గ్రంథాలయ కార్యనిర్వాహకసభ్యులు సమావేశమై వాడెక మాసమునుంచి భవననిర్మాణమును పూర్తిచేయుటకై తీర్మానించిరి. విరాళములు వాగ్దానము చేసినవారలకు తలపువగైరాలు సమయానుకూలముగ అంగీకరించిరి.

హరిదాసుని అవస్థలు

—

(విలేఖరి)

—

[illegible] ౧౧-౧౦-౧౯౪౩

ఇదివరలో పోలీసుఅమీను గారు హరికథను సెలవిచ్చెడివారు, ఎందుచేతనోగాని మొన్న హరిదాసు జనాబు సబుయినస్పెక్టరుగారిజుక్కకై వెళ్ళగా నాయందు కొమ జనాబు నవ్వం తాలూకాదారు సా॥ దగ్గర దరఖాస్తు యిమ్మని యోమన్నారట. ౦౧౬—౦ తారీఖునాటికి [illegible] టక్కా టువెనిమ్మం పా॥ దగ్గరి దరఖాస్తు యిచ్చినాడట, దానిపై ఎవరు చెప్పించుచున్నారు! ఎక్కడ చెప్పుతారు. తెలుపుతూ చెప్పించెడివారి సంతకము చేయించుకొని రమ్మన్నారట యీలాగునుండు [illegible] వ్వను తెమ్మనుచున్నది అయిపోవుచున్నదని హరిదాసు—చింతించుచున్నాడు వీరి పాండిత్యము కేవలము పనిలోదరక ముతూహలమొగాక ఇన్ని అవస్థలేమిటాయని? చిత్త హరికథ జరుగునో జరుగదో చూడవలయును.

—

ఇండ్లపన్నుల రెండంతలచేయుట

జోగిపేట వర్తకుల మొఱ

మెదకుజిల్లాలోని జోగిపేటవర్తకులు మెదకు సూబేదారుగారికి ఈక్రిందివిధముగ దరఖాస్తు ౪ అజూరు ౧౩౪౨ ఫ. తారీఖున పెట్టుకొనిరి:—

"అయ్యా!

కుమారు సెలవినముల క్రింద మాల్గుజారీ మోతిమమోగా రను టాస్కాతుగారితోగూడ తమకు మా గ్రామమును దౌరా పైనవచ్చిన సమయమున, మా గ్రామమందయుండ్లపన్ను రెండంతలుగా హెచ్చించినారు, ఈ హెచ్చుపన్నులు మాకు చాల భారముగానున్నవి. వీటిని భరింపజాలము" అని దరఖాస్తుచేసికొనియుంటిమి. దానిని తమరుమాజిల్లా అవ్వలు తాలూకదారుగారికంపిరి కాని వేరేమియు మాకష్టముల తొలగించలేదు. విచారించనులేదు ౧ అజూరు ౧౩౪౨ ఫ నుండి ఈ హెచ్చుపన్నులు వసూలుచేయబడుచున్నవి.

ఇప్పటికాలమునవున్న ఆర్థికకష్టములు వ్యవసాయమును వర్తకమును, ఇతరవృత్తులను ఏప్రకారము మందపరచినవో తమకు తెలియనిసంగతికాదు. మేముకేవలము వర్తకవృత్తికల వారముకాము. భూములకలవారముకనుక వ్యవసాయముతోకూడ సంబంధమున్నందున మేము పెద్దపెద్ద మొత్తములు మాల్గుజారీ పన్నులక్రింద చెల్లించినవారమైయున్నాము. ఒకప్పుడు మా గ్రామపువర్తకము చాలుగానుండెను, కానిఇప్పుడు యావత్ప్రపంచమును ఆవరించియున్న ఆర్థికమాంద్యము మాలోప్రతివానిని చిక్కులలో ఒత్తిడిచేసినది మా గ్రామస్థులిప్పుడు మునుపటిపన్నులకు రెండంతలిచ్చు స్థితిలోలేము. మునుపటిపై మంచికాలమువచ్చునేమో, అప్పుడు ఎక్కువపన్ను లియ్యగలమేమో కాని ప్రస్తుతము మాకుశక్తిలేదు. తాము జోగిపేటవచ్చినప్పుడు స్థితిగతులను స్వయముగా పరిశీలించి యున్నారు.

మామనవియేమనగా, ఇప్పటిస్థితిలో మావ్యాపారము సాధారణముగా జరుగుటయే కష్టముగనున్నది కనుక హెచ్చుపన్నులమాట ఎత్తుటకేవీలులేదు మేము అవ్వలుతాలూకుదారుగారివద్ద దరఖాస్తులిచ్చుకొంటిమి. కాని నిరుపయోగములైనవి. తమరు శ్రద్ధవహించనిచో మాకష్టములు గట్టెక్కవట్లులేదు. రెండంతల హెచ్చుపన్నుల యివ్వవలయునని పట్టుబట్టినయెడల గ్రామస్థులు దేశాంతరగతులు కావలసివచ్చునని సంశయము తోచుచున్నది. మొత్తముమీద పరిస్థితులు కష్టముగానున్నవి. మీరు న్యాయదృష్టిని బరపిన గాని మార్గములేదుకనుక ప్రార్థనయేమనగా,

౧. మాస్థానిపిస్థితిగతుల విచారణచేయించి న్యాయముగునాజ్ఞ దయచేయించగలరు;

౨. విచారణజరిగి పర్యవసానము తేలువరకు హెచ్చుపన్నుల వసూలుచేయుట ఆపగలరు."

దస్కతులు.

మన్నాముపల్లి నారాయణ, రంగాకిష్టయ్య, చింతలశంకరయ్య, దట్టా నారాయణ, బుక్కాజోగయ్య, కటకంసాంబయ్య, పల్లె మల్లయ్య, పురంనిశోభా వర్తకులు.

స్థానిక వార్తలు

ముకర్రంజా బహద్దర్ గారి జన్మోత్సవము

బ్రాడ్‌కాస్టు ప్రోగ్రాము

౧అజూరు ౧౩౪౩ఫసరియగు ౬అక్టోబరు ౧౯౩౩వ తేదీనయువరాజకుమారులగు వాలాషాన్ ముకర్రమ్‌జామీర్ బరకత్ అలీఖాన్ బహద్దర్ వారిజన్మదినోత్సవసందర్భమునసయ్యదుమహబూబ్ అలీగారు తమ బ్రాడ్‌కాస్టు స్టేషనులో ప్రత్యేకపుఏర్పాటులుచేయుచు ఈక్రింది ప్రోగ్రాముల బ్రాడ్‌కాస్టుచేయనుద్దేశించిరి.

బాలురకు

౧ అజూరు ౧౩౪౩

భారతీయ కార్యక్రమము,

వేళ సాయంకాలము ౫ నుంచి ౬-౩౦వరకు

౧. మనచక్రవర్తి మ.ఘ.వ. నైజాము ప్రభువులుగారు.

౨. వాలాషాన్, నవాబ్ ముకర్రంజా బహద్దరువారి యొక్కయు, వారిమాతాపితలయొక్కయు జీవిత చరిత్రలును:

౩. మ.ఘ.వ. నైజాము ప్రభువుగారిచే రచింపబడిన పద్యరత్నము:

౪. వాలాషాన్ నవాబ్ మొజంజాబహద్దురువారిచే రచింపబడిన పద్యరత్నము.
[ఇఫ్తికార్ అహమ్మద్ అను దశవర్షప్రాయపు బాలునిచే]

౫. వాద్యముల గానము. [సారంగి, సితార్, ఆర్మోనియం,

౬. రైలుప్రయాణము. [ఇంజను కూత, ప్రయాణీకుల మాటలు]

౭. పురోద్యానవనమున విహారము, [వివిధపక్షులయు, మృగములయు ధ్వనుల ననుకరించుట]

౮. ఉర్దూ,ఫార్సీ,పాటలు. [రామవరము సతిగారిచే]

౯. బాలబాలికలకథల,

౧౦. కోమితానాసాని దక్కను: సద్దీక్ మహమ్మద్ గారిచే.

యూరపియ ప్రోగ్రాము

సా ౬-౩౦నుంచి ౭వరకు.

౧. ఉపోద్ఘాతము.

౨. వాలాషాన్ ముకర్రమ్‌జాబహద్దర్ గౌరవార్థమై డాగ్లాసుసతిగారిపాట.

౩. సైనికదళముల డ్రిల్లు

౪. ఫ్రాన్ సిస్ థామ్‌సన్. మిస్ డోరాంసన్ ఇద్దరు పాడెడుపాట

౫. త్రయోదశవర్షముల బాలుడగు గ్లాటీస్ పాలుఅను వాని పియానోసోలో.

౬. జాక్,మరియు. టీన్ స్టాకు.

౭. వ్యవసాయప్రదేశము.

౮. జోలపాటలు.

౯. డోగ్లాసుసతియు తారాపూర్ సతియు కలసి పిల్లల చర్యల మనోహరముగా చెప్పెదరు.

౧౦. ద్వాదశవర్షముబాలుడగు చీనాయ్‌యను వాని పియానోసోలో.

౧౧. సంభాషణ

౧౨. ఆల్లాఉద్దీన్.

౧౩. జోలిపాటలు.

౧౪. ఫిల్లి, ఫిడెల్.

మ.ఘ.వ. నైజాముప్రభువుగారిని భగవానుడు దీవించుగాక! చక్రవర్తిగారిని పరమాత్ముడు సంరక్షించుగాక.

సయ్యద్ మహబూబ్‌అలి.
బ్రాడుకాస్టు స్వంతదారుడు.
[హైదాబాదు బులెటినునుండి]

జూరీ (పంచాయతిదార్ల) నిర్ణయము

౧౩౪౪ఫ.యొక్క మొదటిమూడునెలలో జూరీ మెంబర్లుగాను జూరీలుగాపనిచేయుటకు ౧౫౦మందినిఎన్నుకొంచినారు. వీరిలో(౫)గురు హిందువులుకలరు. అందులో దేశభక్తాగ్రగణ్యులగు వామనరావుగారును చింతలు గోపాలరెడ్డిగారును కలరు.

నిజాంసాగరు విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవము

నిజాంసాగరములో ఏ యుత్సవమును నవాబుఅజంజాహుగారు జరుపెదరని తెలియుచున్నది.

సైకిలుమీద ఇద్దరు

ఒకసైకిలుమీద ఇద్దరు కూర్చుండిపోవుచున్న నేరమునకై పోలీసువారు పట్టుకొనిరి.

వార్షికోత్సవము

కాయస్థ యువజనసంఘమువారి వార్షికోత్సవము న్యాయమూర్తి రాజాబహద్దరు విశ్వేశ్వరనాథు బి.ఏ ఎల్ ఎల్.బి. గారి అధ్యక్షతతో జరుగుచున్నది.

మోటారు తాకిడి

అన్వరుద్దీను అనుమోటారుడ్రైవరు మోటారునడుపుచు ఒకవిద్యార్థిని తాకించినందున పట్టుపడినాడు

తాత్కాలికముగా బిజిలీ దీపములు

ఏదైనా ప్రత్యేక సందర్భములందు బిజిలీ దీపములు తాత్కాలికముగా పెట్టించుకొనగోరువారు రెండుదినములకు ముందు దరఖాస్తు యిచ్చుకొనవలెను. తొందరగా కొత్తనివారు పైనచెప్పిన ప్రకారము ముందుగా తెలుపకపోయినను రు. ౧౦లు అధికముగా చెల్లించవలెను. అనాడే పెట్టించుకొనవలసినచో రు. ౧౫లు చెల్లించవలయును.అని విద్యుచ్ఛాఖ [పీకప్‌బర్కీ]వారు తెలుపుచున్నారు.

హైద్రాబాదు పురపాలక సంఘము

పింగిలి వెంకటరామరెడ్డిగారి యాధిపత్యముక్రిందగత శనివారమునాడు హైద్రాబాదు పురపాలకసంఘమువారు సమావేశమైరి. ప్రప్రథమమున నవాబ్ ఫఖరుల్ ముల్క్ బహద్దరువారియొక్కయు రాజా ఇంద్రకరణ్ గారియొక్కయు నిర్యాణముల విచారించుచు కర్నల్ ముకరి తీర్మానమొకదానిని గావించిరి స్వర్గస్థులగు వీరిద్దరి గౌరవార్థమై సమావేశమొక కొంతకాల మాపుదల గావింపబడెను. అగ్నిప్రమాదనివారణశాఖయొక్క మాసనివేదిక చదువబడెను అందెందు ముఖ్యాంశములన్నింటిని సభ్యులందరంగీకరించిరి. మల్లాముబజారులోని శిశురక్షణ కార్యాలయపు ఖర్చులకుగాను801-0-0 రూపాయలను స్థిరపరచిరి. కాగితముకగిరా చిల్లరసామానుల సరఫరాచేయగలందులకు తమ్మునియోగించవలసినదని మీరు మెహబూబ్ అలీఖాన్ ప్రార్థనపత్రము చదువబడి ఉపసంఘపు అభిప్రాయమునకై పంపబడెను. సాంచాలోమురికికాలువ కట్టడమునకు 150/— రూపాయలను,కాచిగూడ మురికికాలువ కట్టడమునకు మరియొక 1500/— రూపాయలును నియోగింపబడెను. తేగమబాజారులోనిటిపన్నుగాను 58-2-0 ఏర్పాటుచేయబడెను 1897 రూపాయల పైకేకనంబరు పలకలను తయారుచేయుటకై ఆమోదింపబడెను. బిల్లుకలెక్టరగు ఫాయిజుద్దీన్ గారికి మొత్తము అందచేయబడును. ఇప్పటికున్న మున్సిపాలిటీ కార్యాలయమును వ్యాఖ్యాధిపతులతో చేయుచున్నట్టు నాంపల్లిసరాయిలోని వంటవాని జీతమ హెచ్చింపబడెను. సితాబాయిగారు పై యంతస్తు నిర్మాణమునకై యాజ్ఞనివ్వవలసినదని పెట్టుకొనిన దరఖాస్తు త్రోసివేయబడెను. జహంగీరునిన్సాకేగముగారి నూయిని పూడ్చుటకు ఆమెభూములలోనుంచి తీసి వినియోగింపబడిన కాల్లఖర్చును వేతనములోపొంద, ఆమె ఖర్చుతో పని చేయబడును.

ఎలెక్ట్రిసిటీకేట్లను తగ్గించి సముచితమైన ఎలెక్ట్రిసిటీని పురపాలకసంఘమువారు ఖర్చుచేయునట్లు ప్రత్యేకపు తగ్గురేట్లను వెయ్యవలసినదని యొక తీర్మానమును ప్రారంభించుచు ఉచితమని ఎవరో నొక తీర్మానమును చేసిరి. వీరిప్రార్థనతోనే ఇటులనే ప్రత్యేకపు పదహారుసు కల్పించి, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటువారిచ్చు రేట్లకన్న తక్కువరేట్లకు సరబరా చేయుచున్నదని వారికి తెలుపబడెను. నూతనపథకమునకు కావలసిననిధి కొంతవరకు తాను ముందుగా ఇవ్వగలనని రామిరెడ్డిగారు సెలవిచ్చిరి.

ఈవిషయమై తగినరేటులను చూచుకొని తమపని ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటువారికి తెలియజేయుటుచితమని జస్టిసు రాజాబహద్దర్ విశ్వేశ్వర్నాథుగారు నుడివిరి. కాని సభ్యులలో నెక్కుడుమంది దీనిని యెరుగనిచో విశ్వేశ్వరనాథ్ గారు తమ తీర్మానమును వదలుకొనిరి.

కార్యావేశను తిరిగి యీ సాయంత్రము కలియును.

రాకపోకలు

నవంబరునెలలో గా. మెక్ట రెసిడెంటుగారు తిరిగి హైద్రాబాదుకువచ్చెదరు.

నిజాంరాష్ట్ర తృతీయాంధ్ర మహాసభ

ఆహ్వానసంఘము. ఖమ్మము.

అయితరాజు జీడికంటి రామారావు. అధ్యక్షుడు.	వేముగంటి రామకృష్ణారావు. హైకోర్టు వకీలు
ఊటుకూరు లక్ష్మీనారాయణరావు. ఉపాధ్యక్షుడు	వనం వెంకటనర్సింహారావు.
ఊటుకూరు వెంకట రామారావు. కార్యదర్శి	పాటిబండ్ల రఘుపతిరావు.
కందిరాజు వెంకట కిషన్ రావు. సహాయకార్యదర్శి	కొండబోలు వెంకయ్య,
నుగ్గల తేజం కోశాధ్యక్షుడు	బత్తుల బసవయ్య.
	(కార్య నిర్వాహక సభ్యులు)

విజ్ఞప్తి

శ్రీ

ఖమ్మము మెట్టున జరుగబోవు నిజాంరాష్ట్ర తృతీయాంధ్రమహాసభ విషయమై కొందరు స్థానికులకును, పరస్థానికులకును కొన్ని యపోహలు గలిగినట్లు వినుచున్నాము.

సభ కాలములో హరిజనులను దేవాలయప్రవేశము జేయించెదరనియు వారితో వంటలు జేయించి, వర్ణవిచక్షణలేని భోజనపు సెదరనియు తీవ్రసంస్కారవిషయమైన కలవరములను బుట్టింప జూచుచున్నారనియు కింవదంతులు గల్పింప బడుచున్నవని వినుచున్నాము.

ఇవన్నియు అసత్య విషయములు. మేమిట్టి విషయములేమియు తల పెట్టలేదని విన్నవించుచున్నాము. హరిజనులతో సంపర్క విషయములలో గాని, భోజనభాజనపు ఏర్పాటులలోగాని ఆచార వ్యవహారపు పట్టుదలగల వారికెట్టి మనఃక్లేశకరములగు ఇబ్బందులు గలిగించుటకును ఆహ్వానసంఘము వారుద్దేశించుకొనలేదు.

అన్ని జాతులవారికిని కలిసివచ్చునట్లు బ్రాహ్మణ, వైశ్యులు మున్నగువారిసే నేమించి నిత్య సంధ్యానుష్ఠాన కర్మిష్ఠులగు సనాతన ధర్మావలంబకుల ప్రత్యేకాచారానుకూలముగను, ఏ యే వర్ణములవారికి వారివారి యనుకూలములుగను వారివారి యభీష్టప్రకారముగ ప్రత్యేక భోజన శాలలను నిర్మాణము గావించి ఆవిధముగా భోజన వసతులను చేయింప నిశ్చయించియున్నాము. మరియు నీసభలో రాజకీయవిషయములు చర్చింపబడవు. ప్రభుత్వమునకు విరుద్ధములగు సంగతులేవియు ప్రసంగింపబడ వనుటకు మన మ. ఘ. వ నిజాంప్రభుత్వమువారు దయాపూర్వకముగ నీమహాసభ సమావేశమున కంగీకరించుటయే ప్రబల సాక్ష్యమైయున్నది. గావున ఏతత్సభయందు సనాతనాచారపరులును, సంస్కారప్రియులును, ప్రభుత్వోద్యోగులును, నిజాంరాష్ట్రమునందలి సమస్తాంధ్రులును నిస్సంకోచముగా బాల్గొనవచ్చునని మనవిజేయుచున్నాము.

మహాసభయొక్క నిజతత్త్వము దెలియక కల్పింపబడిన ప్రవాదములనునమ్మి సభాసమావేశమున కంతరాయములనుగల్పించి తన్మూలమున తీరనియప్రతిష్టనార్జించక ఖమ్మముమెట్టుయొక్క ప్రఖ్యాతికిదియొక మహత్తరావకాశమని గ్రహించి నిజాంరాష్ట్రమునందలి ఆంధ్రమండలములన్నిటి పక్షమున జరుపబడుచున్న విఖ్యాతమగు నీమహాసభ ఖమ్మముమెట్టు నగరమున విజయప్రదముగ నిర్వహింపబడునట్లు స్వేచ్ఛగా సభా సమావేశములందు బాల్గొనియు, ప్రోత్సాహమొసర్చియు, సర్వవిధముల తోడ్పాటును జేసెదరుగాకయని ప్రార్థించుచున్నాము.

ఇట్లు విన్నవించు విధేయులు

అయితరాజు, జీడికంటి రామరావు
ఆహ్వానసంఘ అధ్యక్షుడు

ఊటుకూరు వేంకటరామరావు
ఆహ్వానసంఘ కార్యదర్శి

శ్రీ సాలార్జంగుగారి విందు.

అలీగడ్ నుండివచ్చిన యూనివర్సిటీ హాకీటీమువారికి శ్రీ నవాబుగారు విందుచేసిరి.

ఆర్యసమాజికులపైన నేరస్థాపన

సెలవుపొందకుండ మతసంబంధమైన ఊరేగింపు చేసి వంగరపై శాసనోల్లంఘనమను అవకాశమునకుగాను బన్సీలాలు వకీలుగారు (అధ్యక్షుడు) వినాయకరావుగారు (మంత్రి) మరి ముగ్గురిపైన, హాలీశేడు మున్సిపుగారు ఫర్దజుర్ం (నేరస్థాపన) వివిపించి, ఉత్తరసాక్ష్యము (సఫాయీ) కొరకు ౨౦ ఆజారు ౧౩౪౪ ఫ. తేదీ ఏర్పరచినారు.

కొలతలబాట్ల ఖానూను వ్యాప్తి

౧ ఆజారునుండి ఈఖానూను ఔరంగాబాదు, రాయచూరు, ఉస్మానాబాదు, వరంగల్లులోకూడా అమలునందు పెట్టవలసినదని హుకుము అయినది.

ప్రైవేటు అభ్యర్థుల గమనిక

ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ఇంటరుమిడియేటు, మెట్రిక్యులేషను పరీక్షల ప్రాతఅభ్యర్థుల విషయములో ఈక్రిందివిధముగా ప్రకటించినారు.

ఇంటరు

౧౩౪౪ ఫసలిలో పూర్వపు అభ్యర్థులుగా పరీక్షలో చేరినపక్షమున గణితశాస్త్రమున పూర్వనియమముల ప్రకారమే వారు పరీక్షింపబడెదరు, కాని వారుకడతేరిన పక్షమున గణితములో మూడవసంవత్సరపు తరగతిలో చేర్చుకొనబడుదురు అని నమ్మకముగా చెప్పరులేదు.

మెట్రికు

ప్రాతఅభ్యర్థులు తమ సబ్జక్టులను పూర్తిచేసికొనుటకై పరీక్షలో మరల చేరవచ్చు సైన్సుపరీక్ష క్రొత్తనియమముల ప్రకారము ఇచ్చితీరవలెను.

సివిలుసర్వీసు టేనిసుపోటీ

౧౩ ఆక్టోబరునుండి ౨౦ ఆక్టోబరువరకు జరుగును. దీనిలో సివిలియనులు అందరుచేరవచ్చును ప్రతిదినము ఉదయము ౯ గం॥ నుండి సాయంత్రము ౪ గం॥ నుండియు ప్రారంభమగును. ఫీసు నాల్గుమాసాయిలు ౧౦ ఆక్టోబరునకుముందు దాఖలు కావలయును.

బందోబస్తు ట్రైనింగు

ఈ ట్రైనింగు పూర్తిఅయిన తహస్సీలుదార్లు యీక్రింది నూకాలకు పంపబడుచున్నారు.

[౧] జాలురుస్తుంజిసా॥ తహస్సీలుదారు: మెదకు
[౨] సయ్యదు మొహ్యిద్దిన్‌సా॥వరంగలుకు
[౩] ఆలీఅహమదుసా॥
[౪] సయ్యదు సజ్జాదుహుసేన్ సా॥ఔరంగాబాదుకు
[౫] సయ్యదు షాఆలిసా॥ గుల్బర్గాకు

పంచదారగిర్ని ఖాయం

సర్కారువారు నిజామాబాదుజిల్లా బోధను తాలూకాలో ఈకార్ఖానా ౧౫లక్షల రూపాయలతో ఖాయంచేసెదరని తెలియుచున్నది.

సర్కారీ ముద్రణాలయము

దీనిఖర్చులో తగ్గింపు జరుగనున్నదని తెలిసినది.

"నిజాంగజెటు" పత్రిక

ఈపత్రిక యొక్క సంపాదకుడు మ ఘ వ. ప్రభువుగారిదర్శనభాగ్యమును ౨౬ ఆబాను నాడు పొందెను.

చించోలులో కొత్త తాతీలుకై ఫర్మాను

ఇదివరకులేని కొత్త తాతీలు(సెలవుదినము) చించోలిగ్రామముకొరకు మ ఘ వ ప్రభువుగారు ఫర్మాను ద్వారా అనుగ్రహించినారు. ప్రతిసం॥షవ్వాలు నెలలో తాతీలు వారు ఖుదానుమా సాహెబు సేనిబీబు మహమ్మదీయ సాధువుయొక్క ఉరుసు జరుగును. ఈతాతీలువారు సెలవియ్యవలెను!

ఆర్యసమాజికుల ఆందోళనము

౨౯ అక్టోబరు ౧౩౪౩ ఫ, గురువారము నాడు ఉదయ మెయిలులో మహ్మదునగరము ఉత్తరహిందూస్థానమునుండి ఈ క్రిందిమహాశయులు హైదరాబాదు (నాంపల్లి) స్టేషను లోదిగి నగరప్రవేశము చేసిరి. వీరు హనుమానుటేకిడివద్దను న్న జైనధర్మశాలలలో బసచేసియున్నారు

౧ నారాయణస్వామిజీగారు (సార్వదేశిక ఆర్యకేంద్రసంఘ ముయొక్క సంగ్రామఉపసంఘముయొక్క అధ్యక్షుడు

Premdent, Committee of Achain, Intrnational Arpam Leazur Delhi

౨. స్వామి స్వతంత్రానందగారు

౩. ఆచార్యరామదేవు బి ఏ గారు (పూర్వగురుకులవిశ్వ విద్యాలయ ప్రధానాధ్యాపకులు)

జన్మోత్సవపు సేనావిన్యాసము

రేపటి రేపు ఉదయము వేళ ఫతే మైదానములో జరుగును సర్కారువారి సేనావిన్యాసము ౪ దినములవారు జరుగును. యువరాజుగారు దయచేసెదరు

కొత్వాలీ సదరుమాజముగారు

బొంబాయివెళ్లినారు

శ్రీగద్వాల రాణీగారు

నగరము దయచేసియున్నారు

సరోజనీ దేవిగారు

బొంబాయివెళ్లిరి.

అబూబకర్ దినము

౨౬ అక్టోబరు నాడు మక్కామసీదులో వైభవముగా జరుపబడినది

అవురంగాబాదు సెషన్సుజడ్జి

వీరు ఉత్తరహిందూస్థానమునుండి నగరమువచ్చి నవాబ్ జుల్కదరుజంగుబహద్దరు గారి భవనమునబసచేసి, చార్జి పుచ్చుకొనుటకు అవురంగాబాదుకువెళ్లెదరు వీరిపేరు మహమ్మదు ఉల్లాఖాను బారిష్టరు

అబూనసీరుమిర్జాగారు

చికిత్సకొరకు జర్మనీకివెళ్లియుండినవీరు ౨౬ అక్టోబరు నాడు నాంపల్లిస్టేషనులోదిగిరి వీరు హైదరాబాదు స్మాలు కాజు కోర్టు దావాలు జడ్జిగారు

రాళ్లవర్షము

హుసేనీ ఆలంవీధిలో అనుభవింపబడుచున్న ఈ మరా గతమును పోలీసువారుశోధించి అపివేసిరి

బందోబస్తు నాయబు నాజము

వీరు నిజామాబాదువైపు దౌరావెళ్లినారు.

రైలు మోటరుబస్సు

సర్కారి మోటరుబస్సులు ముంద బాదెహుమాయం (సోమాజీపేట) వరకు నడువగలవట ౧ అబానురు ౧౩౪౩ ఫ నుండి

కూలివాడు చనిపోవుట

అబ్దారుఖానా (కష్టేలమండి) వద్ద ఇల్లుపడగొట్టుచుండగా ఒకకూలివాడు క్రిందపడిమరణించెను

సరోజనీ దేవి

వీరు ౨౩ అక్టోబరు నాడు పురోద్యానములోని చిత్రప్రదర్శనశాలను పరిశీలించిరి

పెట్రోలుకాలుట

బాదర్ఘాటు వంతెన ప్రాంతమున ఇబ్రాహీము బేగు ఒకమోటారుబండిలో ౧౨ క్యానుల పెట్రోలు తెచ్చెను ఇంజనులో జ్వాలపుట్టి కారుకాలిపోయెను. నష్టము ౫ వందల రూపాయలు

గణేశ మహోత్సవము

(ఒకవిలేఖరి)

మహబూబునగరము, తేది ౧౭-౯-౩౪ —

ఇచ్చట ప్రతిసంవత్సరమున ఈవుత్సవము మిక్కిలి వైభవముతో మూడు సమాజములవల్ల కొనియాడబడుచుండెడిది ఈసంవత్సరము శ్రీరామ భక్తసమాజము, దత్తగుపువాండలి శ్రీ సీతారామాంజనేయ భక్తసమాజము వీరలవలన గణేశస్థాపన ప్రారంభదినము నుండి, విసర్జనాంతము వరకు ప్రతిదినము పవిత్రిగా జరిగెను పూజామహోత్సవము లేగాక పారాయణములు పురాణములు ఉపన్యాసములు, సంకీర్తనలు భజనలు, మిక్కిలి వినోదముగా జరుపబడెను

శ్రీ సీతారామాంజనేయ, భక్తసమాజము అందములో పండితులు ఉద్యోగస్థులు, ప్లీడర్లు, అధికముగా సభనలంకరించియుండిరి అవధాన ప్రారంభమున పుష్పహారములచే ఆచార్యులవారిని తదితరపండితులను కార్యదర్శిగారు, గౌరవించిరి అంతట ఆచార్యులవారు సభవైదృష్టినిబారించి ఈక్రిందిపద్యమును దశావతార ప్రార్థన పూర్వకముగా రచియించిరి

కం శ్రీమత్స్యకూర్మకిటిహరి
వామన భృగురామరామ బల ౯ సముఖ
శ్రీమహిత బౌద్ధకలికి సు
ధామసుతమమ్ముబ్రోవు నయగుణచరితా

ఆచార్యులవారిని పండితులు యీదిగువ ఉదహరించిన అష్టవిధములుగా ఒకేసమయమున కష్టపెట్టనూహించిరి గాని సర్వశ్రోతలకు అత్యానందమొసగునట్లు తదష్టావధాన నైపుణ్యమును ప్రకటించిరి

సమస్యనుపూర్తి జేయుచు, యితరములగువానిని పృచ్ఛకులకు ఎడనివ్వక నిపుణముగాగెలచిరి ౧ అప్రస్తుతప్రశంస ౨ పురాణకాలక్షేపము ౩ గ్రంథస్మరణ, సంకేతములతో స్వప్రమాణములతో సమాధానములుగొనుట ౪ చదరంగము ౫ వాచకము ౬ ఘంటలగుర్తించి మొత్తముసంఖ్యలను దెలుపుట ౭. వ్యస్తాక్షరి ౮ పైరెండుసమస్యలను పూర్తిజేయుట యుచియున్నయు ఏకకాలమున జరుపబడినవి అకాలమున నొకవిద్యార్థి యీక్రిందిపద్యమును తమసమాజము పేరు యతిలోవచ్చునట్టుగా పూర్తిజేసి అతిచతురతతో జదివెను

సీ శ్రీగిరిజానాథ సేవితపద యుగ్మ
సీతాసతీసేవ్య చిత్స్వరూప
తారాధినాథ సుందరముఖ విలసిత
రాకానిశీథాభ్రవర్ణ రమ్యహాస
మాండాత్యముఖ రాజమానితసుశరీర
జగతేకరక్షణ సచ్చరిత్ర
నేరము భవదీయ నిత్యలక్షణమెన్న
యజ్ఞపాలసదేయ యజ్ఞనాథ,
తే గీ సర్వలోకైకవందిత సాధుపాల
మాధవానిమ సద్భక్తి మరవమయ్య
జగతినిమ్మలమతియింప జాలనయ్య
ముక్తిదాయకమమ్మేలు మోహనాంగ

పిమ్మట ఆచార్యులవారు మంగళపద్యమునుచదివి కార్యక్రమము జయప్రదముగా గావించిరి

పిమ్మట శ్రీయుత రామశాస్త్రిగారు ఆంధ్రమహోపాధ్యాయుడు ఆచార్యులవారి కవితాచతురతను మరియు పాండిత్యమును కొనియాడిరి.

తేది ౧౮-౯-౩౪ శుక్రవారము మధ్యాహ్నము ౨ ఘంటలనుండి విసర్జనమహోత్సవము జరిగెను రాత్రి ౫ ఘంటలవరకు అమితానందముతో భజనలు సంగీత వాయిద్యములు మంగళధ్వనుల కోలాటములు మొదలగుసద్వినోదములనిండి వీధులలోఊరేగింపు మిక్కిలి అక్కజముగా జరుపబడెను. దీని రక్షకభటాధ్యక్షకమిటీవారు విధిప్రకారముగా తమతమ డ్రెస్సులతోవిచ్చేసి ఏవిధమగువిఘ్నములు గలుగనీకకాపాడిరి అందులకు వారల మహోపకారములను పొగడుచు వారలకు కృతజ్ఞతాభివందనములు దెలుపుచున్నాము యీ వుత్సవసమయమున సుమారు ౨ వేల స్త్రీపురుష జన సమూహము గుమిగూడియుండిరి. అప్పుడు పురవాసులకుగలిగిన యానందమునకు మేరలేకయుండెను. యిట్టి సమ్మేళనము యీదేశాభ్యుదయమునకు ప్రజా సంమోదమున కాకరమైన దియనుచు ప్రజలు వేనోళ్లపొగడుచుండిరి ఇట్లు మహోత్సవమంతయు జరుపబడెను

తెలంగానా వ్యవసాయకుల కష్టనష్టములు

వానలు

అర్ద్ర మొదలుకొని అశ్లేషకార్తెవరకు, తెలంగానప్రాంతమందువిడువని వానలుబడి ప్రసాసపైరులు జానుబట్టిపోయినవి ఇతరల్లీపంటలకుఅదనుకొరకై వేచకబడినవి రోజువానబడుటమూలమాకొని చెరువుపంటలకునురాక బావులక్రింది భూములవారు ముసురులో మోటలువిడువకుండాకొట్టుచూచేయుచుండిరి చెరువుపంటలక్రింద వరినార్లు పోసుకొని పెద్దవానలకొరకుఎదురుచూచుచుండిరి కాలముగడచిపోయెను కొన్నిపంటల క్రిందనార్లుముదిరెను కొన్నిచెరువుల కింద నాట్లుపెట్టినపైరు లేదు దీని ముఖకారణము ఒకవ్రు ప్రసాపమరియు వరిపైరులనింకుపొట్టలతో వున్నసమయము పుబ్బకార్తె సగము వెళ్లిన తర్వాతఒకవానబడెను ఉత్తరప్రాంతముచిలుమున చినుకుబడిపైరు లన్నియు పాల్పడ్డాజేసినవి వరమొహో వర్మబోయినదిలతేరి కంకులుమాత్రమున్నవి గింజలేదు. విపరీతమైనగాలిపెట్టుటచే ఈముమున్నవరిపైరు ఎసరిగా పాల్పకాక కొలుపోయెను

అంటువ్యాధులు

ఒకవైపుఅమ్మవారు, ఇంకొకవైపు కలరా (గత్తర) లేదా వైపుప్లేగు మొదలగురోగములుముట్టుకొని యావజ్జనుల ప్రతిపల్లెపట్టణము ఆనకుండా పీడించుచున్నవి పశువులకుకూడా అనేక అంటువ్యాధులు సంపూర్ణముగా సోకుచున్నవి.

పైరులు

సజ్జపైరులు మొక్కజొన్నపైరులుపొట్టలతో యుండిపోయినవి జొన్నపయిర్లుపువ్వుచేసులు సమయానుకూలముగా వానలులేకయె, దీపోవుచున్నవి అయినను పయిర్లువేసి కాలమందువిడువకుండా వానలబడుటయుతిర్యాతిముక్కనేర్దముఅయ్యె వరకువానలులేకపోవుటయు అయినను వేయుటకు సమయము దాటిపోయింది ఇటులనే ప్రత్తి పైరులు మొదలగు పయిరులన్నివిత్తుమకు తవకబడిపోయినవి కాలమువచ్చేటిటను గావరిపయిరుల్ల చల్లతెగులు జొన్న పయిరులకుకాటుక తెగులుతయిరు నుపయిరులకు నూసరిపురుగు మొదలైనకీటకాలుదగలుచున్నవి వ్యవసాయకుల కష్టనష్టములు వ్రాయుటకు అపరిమితముగానున్నవి

ఆర్థికము

వ్యవసాయకులకు కాలముపరిస్థితులమైనది వానలు సమయానుకూలము పడుటలేదు మనుష్యుల పశువుల, పైరుల, రోగములాక్రమించినవి ధరలుపడిపోయినవి సాహుకార్లు అప్పుఇచ్చుటలేదు కొనిదాకాలపై దావాలు ఎవి రైతులనన్నివిధముల కలతచేయుచున్నారు

పంచారి

కుష్టువ్యాధికి ఉచితచికిత్స

కుష్టువ్యాధి, వ్యాధులలో ఒక భయంకరవ్యాధియని ఎల్లరెరింగియే యుందురు ఈవ్యాధికి తగిన చికిత్సచేయు, వైద్యులమగు ప్రత్యక్ష ము పక్షమునుండి, డిచ్‌పల్లి లోమాత్రము, ప్రత్యేకఏర్పాటు గావింపబడినది

ప్రస్తుతము మహారాజా సర్ కిషన్‌ప్రసాదు బహద్దూర్ రాజాబహద్దూర్ వేంకటరామారెడ్డి ఓబెదు కో బెల్లంపల్లిగారి ప్రోత్సాహమువలన, అముర్వేద కుష్టువ్యాధి దివ్యౌషధమును, వద్యుల గోపాలకృష్ణయ్య నాయుడుగారివలన కుష్టురోగులకు చికిత్సజరుపుటకు వేములవాడలో వైద్యశాల నిర్మించినారు వ్యాధిగ్రస్తులీ తరుణమును గోలుపోక, లాభపడుదురు గాక నిషందు ఉచితచికిత్సచేయబడును.

భోనగిరి రైతుల మొఱ

వీరు ౨౪ అక్టోబరు నాడు టాస్కుమగారిదర్శనముచేసి తమకష్టములచెప్పుకొనిరి వారు హాకల్యమువిని ఆలోచించెదమని వాగ్దానమొసంగిరి

(యిప్పుడే తెలిసినవార్త)

భువనగిరి మర్యాందారూకుదారు పై అక్కడిసాహుకారులుమాకమసర్కారులో టోల్ టాక్సువిషయమై మొఖాయతు పేసుగా పూర్వమునుండి ఉన్నట్లు టోల్ టాక్సువసూలుకొరకు మహాకమసర్కారీ హుకుంఅయినట్లు తెలియుచున్నది

గోలకొండ పత్రిక
(భావనామ సం॥ భాద్రపద బ॥ ౧౨
గురువారము

ఆంధ్ర బాలికలకు కళాశాల

—:—

ఇటీవల వెలువడిన ఉస్మానియా విశ్వవిద్యాలయ నివేదికనుగూర్చి సమయాభిప్రాయమును దెలుపుచు, మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు విద్యాశాఖపై ఖర్చుపెట్టబడుచున్న ద్రవ్యమునకు తగినంత విద్యావ్యాప్తి లేదనిరి. ఈ అభిప్రాయమును మేము ఇదివరకెన్నడో తెల్పియుంటిమి. ఎంతఖర్చు పెట్టబడినను, దానికితగినంత విద్యావ్యాప్తి లేకుండుటకు కారణములు ఒకటికంటె యెక్కువగనే యుండవచ్చును కాని, వాటిలో ముఖ్యమైనది మాతృభాషద్వారా విద్య నేర్పించు ఏర్పాటులు లేకుండుట యనవచ్చును. ముఖ్యముగా స్త్రీలవిద్యా వ్యాప్తికి అట్టి ఏర్పాటులు ఎక్కువ అవసరము. భారతీయస్త్రీలు విద్య నేర్చునది సాధారణముగా ప్రభుత్వోద్యోగములకు గాదు. కాబట్టి రాజభాషయగు కారణమున అన్య భాషద్వారా విషయపరిజ్ఞానమును సంపాదించుట వారికి అనవసరమైన శ్రమయగుచున్నది

దీనినిగుర్తించి, కొందరు ప్రజాహితతత్పరులు నాలుగైదేండ్లక్రిందట ఈనగరమున స్థాపించిన ఉన్నతపాఠశాల అల్పకాలములోనే కళాశాల దశకు రాగల్గుట హైదరాబాదు బులెటిన్ పత్రిక చెప్పినట్లు, ఈరాష్ట్రీయులు, ముఖ్యముగా ఆంధ్రులు సంతోషింపదగిన విషయమైయున్నది. ఈశాల గత మెట్రిక్యులేషను పరీక్షయందు గతసంవత్సరపు మెట్రిక్యులేషను పరీక్షయందు కడతేరిన అయిదుగురు విద్యార్థినులు ప్రశంసింపబడిరి.

ఈబాలికాపాఠశాలయందు ఆంధ్రబాలికలకు వారిమాతృభాషయగు తెలుగులో విద్య నేర్పబడుచున్నది. ఈపాఠశాల ప్రభుత్వసహాయములేక ఒక్క చందాల మూలముననే యింత వరకుజరిగి యభివృద్ధిని సంపాదించినదై యున్నది. పాఠశాలతరఫునుండి ప్రభుత్వద్రవ్య సహాయమునకై ప్రయత్నములు చేయబడినవి గాని ప్రభుత్వమువారి మనస్సు కరుగలేదు. బహుశా వారు, ఈపాఠశాలవలన ఏమిప్రయోజన మున్నదని తలచిరా? భాషాపాఠశాలలపై మన ప్రభుత్వమువారు యింతవిపరీతమైన యనుమానం వహించుటకు యుక్తియుక్తమగు కారణమేమియు కనబడదు. ప్రస్తుతము సుల్తానుబజారులోని బాలికల పాఠశాల చేయుచున్న సేవను మనించినతర్వాతనట్టియనుమానమునకే తావుండదు. ప్రభుత్వమువారు హృదయపూర్వకముగ ద్రవ్యసహాయముతో యీసంస్థకు తోడుపడి దీనిని నాదరించినప్పుడుగాని వారిమనస్సు దాని విషయములో తృప్తిపొందజాలదు.

పాఠశాల వృద్ధియగుకొలది దాని ఖర్చు కూడ తప్పక యెక్కువగును. కాబట్టి ఉదారులగువారు ఇంకను యెక్కువగ బాలికాపాఠశాలకు ద్రవ్యసహాయముచేయుటకై ముందుకు రాసమయమువచ్చినది. ప్రభుత్వమువారు ఈసంస్థకు సహాయముచేయుటకు, ఉన్నత పాఠశాల క్రొత్తగా కళాశాల మెట్టునెక్కిన యీసమయము శ్రేష్ఠతరమైన అవసర సమయము.

—

అన్నిచోట్లను జరిగినది

—

హైదరాబాదులోలేదు

—

కలకత్తా, బొంబాయి, మదరాసు, అహమదాబాదు మొదలగు భారతదేశ గొప్పపట్టణములందు ౨ అక్టోబరునాడు గాంధిగారి జన్మదినోత్సవము, ఉత్సాహపూరితముగా జరుపబడెను అనగా గాంధీగారు ఆత్మాతదిరిముతో ప్రశంసించబడిరి గాని హైదరాబాదు నగరమునందు గాంధిజయంతి జరుపుటకు అనుజ్ఞ యియకపోవుట అది జరుగలేదు.

—

కాలమాన నివేదిక

—

౧౪—౧౨—౧౩౪౩ తో అంతమగువారము

—

శీతోష్ణస్థితి:—ఈవారమందు అక్కడక్కడ తేలికగా వర్షము తుంపురులుపడెను. ప్రతిజిల్లాలోను సరాసరిన ౦.౧౪ అంగుళములు పడెను. ఆదిలాబాదు జిల్లాలోని రాజురాలో అన్నిచోట్లకంటె ఎక్కువవర్షము (౨ ఊ౨ అం॥లు) కురిసెను. రాయచూరు జిల్లాలోని సింధనూరులో తక్కిన అన్ని జిల్లాలలోకంటె తక్కువవర్షము ౧౪ అం॥లు కురిసెను. మెదకులో మహబూబునగరు, నల్లగొండ గుల్బర్గా, రాయచూరు జిల్లాలలో అక్కడక్కడ యెక్కువవర్షములు కావలసియున్నవి. శీతోష్ణస్థితి రమణీయమైయుండెను ఆకాశమందునప్పుడప్పుడు మేఘములు వేయుచుండెను.

పంటలు:—ఖరీఫుపైరు, ఎదుగుచున్నది కొన్నిచోట్ల కలుపుదీయుచున్నారు. వరంగల్లు, కరీంనగరు, మెదకు, ఔరంగాబాదు, నాందేడులలో కొలదిచోట్ల అవర్షముచే నాశము కల్గినది. నల్లగొండలో కొలదిచోట్ల పురుగుపీడలవల్లను నల్లగొండ-గుల్బర్గా-రాయచూరు జిల్లాలలో కొలదిచోట్ల వర్షము చాలనందునను నష్టముకలిగినది. మొత్తముమీద ఖరీఫు పైరు తృప్తికరముగనున్నది.

అది బాగున్నది. దానికికలుపుతీసి నిరుకలుచున్నారు. మెదకు నల్లగొండలలో కొలదిచోట్ల రోగమువల్ల ఈపైరుకు కొద్దిగా నష్టము కలుగుచున్నది.

రబీభూములను పయిర్లువేయుటకు సిద్ధముచేయుచున్నారు, కొన్నిచోట్ల విత్తుట జరుగుచున్నది

నీరు మేత:—త్రాగుటకు నీరును పశువులమేతయు చాలియున్నవి. రాయచూరులోమాత్రము ఎద్దులోపము కనబడుచున్నది. పశువ్యాధి ప్రతిజిల్లాలలోనున్నది.

ధాన్యముల చిల్లరధరలు:—

గోధుమలు హాలీ రూ ౧కి ౭౫ శేర్లు
బియ్యము ,, ,,
జొన్నలు ,, ౧౪౫ ,,

—

నిజాంరాష్ట్రములో ప్రత్తిపంట

—

౧౩౪౩-౪౪ ఫసలీ మొదటి మెమొరాండము

—

౧౯౩౦-౩౧ తో అంతమగు ౫ ఏండ్లలో ఈరాష్ట్రమందు ప్రత్తిపంటక్రింద నుండు భూమిమీద యిండియాలో అంతటను ఆదేపంటక్రింద నుండుభూమిలో వేయింటిలో ౧౪౬ పాలుగనున్నది. యీమెమొరాండములో యిచ్చు ఖరీఫుప్రత్తి వేయబడియుండు భూమి యెంతయైనదియు న్ని, పయిరుయొక్క ప్రస్తుత పరిస్థితులున్ను తెలుపబడియున్నది.

ఇంతవరకువచ్చిన లెక్కలనుబట్టి ఖరీఫుప్రత్తి వేయబడిన భూమియొక్క వైశాల్యము ౭౪౭౧౪౭ యెకరములుగ అంచనావేయబడినది గతసంవత్సర మదేసమయపు అంచనా ౨౫౦౩౪౯ ఎకరాలు. అనగాయీసారి ౧౭౫౯-౨౨ ఎకరాలు. లేక ప్రతి ౧౦ వేల ఎకరాలకు ౭౦-౨౩ ఎకరాలవంతున తగ్గినది మున్నటి అంచనాకంటె తక్కువగా జరుగుటయో లేక ఆలస్యముగ వేయబడి లెక్కకు రానందుననో ఇంకనుకారణము. రాయచూరులోని కొన్నిభాగములలో ఆలస్యముగ వర్షములు పడుటవల్ల విత్తులు విత్తుటకు ఆటంకము కలిగెను. తక్కిన తాలూకాలలో వర్షము చాలియుండలేదు.

పకోలమునకు చాలినంత కురిసినచోట్ల మొక్కలు మంచిగా మొలచెను.

—

మ. ఘ. వ. ప్రభువుగారి కావ్యామృతము

—

ఇటీవల కొంతకాలమునుండి మన ప్రభువుగారు హిందీభాషయందు పద్యములు రచించి ..సుబహో దక్కన్'' దినపత్రికలో ప్రకటించుచున్నారు.

౪ ఆబాన్ నాడు ..హోలీ'' నూర్చిన పద్యములు వెలువడినవి.

౨ ఆబాన్ నాడు మల్లె దేవిషయమున పద్యములు అనుగ్రహింపబడినవి:

ఈసారి పద్యములక్రింద యీక్రింది ప్రభువచనములు కలవు.

నేనువ్రాసిన హోలీపద్యములు హిందువుల భావములతో చెప్పబడినవి. ప్రస్తుతపు నిష్పక్షపాతదృష్టితో రచింపబడినవి. ఏలయనగా, వారిలో (నిక్కులలో) హోలీ దసరా గొప్ప పండుగలుగా ఎంచబడుచున్నవి. ఇదిగాక గురునానకుజీ సిక్కుమతస్థాపకుడు, ఏకేశ్వరోపాసకులు, హజరత్ షేఖ్ ఫరీదు షకర్ గంజ్, రహ్. గారి సమకాలికులు:

—

క్రొత్త బస్సులు

—

నాందేడు, లాతూరువీనిమధ్య ౧ ఆజూరు ౧౩౪౪ ఫసలి నుండి బస్సులు నడుపబడునని తెలియుచున్నది.

—

జన్మదినోత్సవము

—

మ. ఘ. వ. నిజాంప్రభువుగారి మనుమని జన్మదినోత్సవము ౧ ఆజూరు ౧౩౪౪ ఫ. నాడు జరుగును. సన్నాహములు చేయుచున్నారు.

—

గోడగూలిచచ్చుట

—

జాంబాగులో ౨౨ ఆబాన్ నాడు గోడకూలగొట్టుచుండగా ౨ కూలీలు గోడపడిచచ్చినారు.

—

చక్రహరి నర్సరాజుగారి కేసు

శ్రీయుత చక్రహరినర్సరాజు హైకోర్టువకీల్ గారిని కొల్లాపురం మాల బాలిగాడు మొదలగువారు గాయపరచినకేసు జటప్రోలుసంస్థానముజిల్లాకోర్టునుండి సెషన్సుకంపబడెను, రా. రా. పింగిలి వేంకటరామారెడ్డి జాయింటునాజంగారి [గౌరవన్యాయాధిపతి] ఇజ్లాసులో ౨౪ ఆబాన్ సన్ ౧౩౪౩ ఫ. నుండి క్రమముగా సాక్ష్యము విచారింపబడుచుండెను ౨౭ ఆబాన్ సన్ హాల్ నాడు విచారణ ముగిసినది, బహుశా ౯ అజూరు సన్ ౧౩౪౪ ఫ. వాయిదా వేయబడినది.

—

శ్రీయుత ఆయుత్రరాజా జీడికంటి రామారావుగారు ఖమ్మముమెట్టునుండి ౨౫ ఆబాన్ నాడు ఆంధ్రజన కేంద్ర సంఘకార్యదర్శిగారివద్దికివచ్చి ఆంధ్రమహాసభకొరకు విచారించి ౨౭ ఆబాన్ నాడు ఖమ్మము వెళ్ళినారు.

—

హైదరాబాదు సికింద్రాబాదు నగరములోనికి దిగుమతులు [పల్లాలలో]

—

మెహరు ౧౩౪౩ లో

ధాన్యము పేరు	నిజాం రాష్ట్రము నుండి	తక్కినయింది యానుండి	ఇతరదేశములనుండి
గోధుమలు	౬౭౭౧౦	౧౩౭౪౦	౨౧౪
గోధుమపిండి	౧	౩౧౦౫	
కజ్జు	౧౦౫		
బియ్యము	౨౯౬౬౪౦	౧౪౨౭౫	
జొన్నలు	౩౧౭౭౦	౨౦	
సజ్జలు	౫౦౫		
రాగులు	౫		
మినుములు	౪౫౦		
కందులు	౧౫౩౧	౬౦౧	
ప్రత్తి బేళ్లు	౧౫		
నెయ్యి	౪౫౯	౪౬౨౫	
తేయాకు	౧౫	౧౯౧౫	
చక్కెర		౫౭౧౨౫	

—

శాసనసభ

ఇటీవల ఏసభ జరిగినదట కాని చేసినకార్యము బయ ల్పడలేదు

పోలీసుకాన్ఫరెన్సు

బెజవాడలో జరిగిన ఈకాన్ఫరెన్సుకు వెళ్లిన మన పోలి సు అధికారులు తిరిగివచ్చినారు.

నగరమున ప్లేగు

కబాడిగూడెములో ఇద్దరికి (టీకాలు తీయనివారికి) ప్లేగు తగిలినదని ప్రభుత్వమువారు ప్రకటించిరి.

స్త్రీల విద్యాభివృద్ధి మహాసభ

కరాచిలో జరుగబోవు అఖిలభారత మహిళా మహా సభకు అనుబంధముగ ఏసభ ౨ నవంబరునాడు పగలు ౧౧గం ౩౦ నిమిషములవేళ్ల రసిడెంటుగారి మందిరావరణము లో రసిడెంటుగారిసతి మిసిస్ కేడుగారి అధ్యక్షతతో జరు గును. చిత్తుతీర్మానములంపువారు ౧౦ ఆక్టోబరువరకు మి సెస్ హుసేనలిఖాన్ కార్యదర్శినిగారివద్దకి పంపవలెను.

హాల్కే (బే) వోటరులారా!

౧౬ అజారు ౧౩౪౬ ఫ. ఆదివారము
సఫాయీ ఎన్నికలదినము!

ప్రజాకార్య తత్పరత్వము, వాదవివాద సమర్థత,
యూరోపు అమెరికాదేశముల యనుభవముగల

శ్రీయుత, రామచంద్రనాయకు

ఎం. ఏ, బారిస్టరు



మీవోటుకు అన్ని విధముల తగినవారు!

ఇదిమరువకుడు

విశ్వవిద్యాలయ కార్యాలయము

౩౦ అబాన్ నాడు అడ్డిగి మెట్టువనుబోవును. ముద్రణా ముహూర్త అచ్చటికి అవాడే పంపబడును.

స్త్రీల వసతిగృహము

నగరములోని స్త్రీలకు పనిపాటలు నేర్పుటకును వస తిగా హాయార్ గము ౯ ౧౦ నవంబరు తారీఖులలో స్త్రీల వసతిగృహాల వీర్పుచబడును. ఇది హైదరాబాదు రెసిడెం టిదావరణమున జరుగును

సాలార్జంగు క్రికెటు పోటీలు

అజారు నెలలో ఇవి నిజాంకాలేజి ఖేలవారంగమున జరుగును

గోలకొండ కవులసంచిక

మ. ఘ. వ. నిజాంరాష్ట్రాంధ్ర ప్రాంతము లోని మూరుమూలలలోనున్న కవివర్యుల కవితావిలా సమును ప్రదర్శించుటకై "గోలకొండసంచిక", యను పేరం జేయబడు వాఙ్మయకృషి యెంతయు ప్ర శంసార్హము. ఇయ్యది నిజామాంధ్రుల కృతజ్ఞతాం జలులకు పాత్రమైనది

ఇట్లు
విధేయుడు
ఆవునూరు వేణుగోపాలరావు

మాలవ్యా పటేలుగార్ల విజ్ఞప్తి

వివిధనాయకుల ప్రబోధము

[అసోసియేటెడు]

బొంబాయి, సెప్టెంబరు ౩౦:—

నేడు ఉదయమున చౌపట్టి యిసుకమైదానమున స ర్దారువల్లభాయి పటేలుగారు గాంధిజయంతి ఉత్సవములను ప్రారంభించిరి. అచట గొప్పబహిరంగసభజరిగినది. పటేలు గారు జాతీయపతాకమును ,,కాంగ్రెసువారిలో విద్యార్థులు లో మిక్కిలి హెచ్చుమంది నిష్కపటముగా పనిచేయుటచే దను గట్టిఅభిప్రాయము మహాత్మునకు కలిగినది. అందువలన మహాత్ముడీకాంగ్రెసునాయకత్వమును వదలుటనుగూర్చి ఆ లోచించుచున్నారు. ఖద్దరునిబంధనను సరిగా నెరవే ర్చుటలేదు. కాంగ్రెసును వదలుటనుగూర్చి మహాత్ముడింక ను నిర్ధారణచేసికొనలేదు ఆక్టోబరు నెల ౨౧వ తేదిని మహా త్ముడు బొంబాయివచ్చును, భారతకాంగ్రెసు కార్యసంఘ ములోను స్థాయిసంఘములోను తన అభిప్రాయమును వెల్ల డించును. భారతదేశమునందు ప్రజలలో మిక్కిలి హెచ్చు మంది గ్రామములలోనే నివసించుచున్నారు.

మహాత్ముడుచేసినసేవ మాలవ్యాగారి అభిప్రాయము

..గాంధిమహాత్ముని ౬౮వ వర్థంతి ఉత్సవసందర్భ మున దేశములందరితోపాటు నేనుగూడ చాల ఆనందభరి తుడనగుచున్నాను మనదేశమునకు మహాత్ముడుచేసినసేవ మి క్కిలి అమూల్యమైనది. ప్రజలలో అత్యధికముగు రాజకీయ పరిజ్ఞానముకలిగినది. రాట్నములును చేనుగ్గములును మరల హెచ్చుగా వాడుకలోనికి వచ్చినవి. వర్థంతిఉత్సవముల లో మిక్కిలి హెచ్చుమంది ప్రజలు ఖద్దరుకొని కట్టవలె ను, నూలువడుకవలెను. ఈరీతిగా ఈ గృహపరిశ్రమను మి క్కిలిహెచ్చుగా ప్రోత్సాహపరచవలెను. మనదేశమున నిరు పేదలనున్నవారికి ప్రజలీరీతిగా సహాయముచేసినచో వారి కి పుడుకలిగిన దారిద్ర్యపీడతొలగును. వారికి అన్నవస్త్రములు లభించును. అందువలన భగవత్ప్రీతికరము గాన ఖద్దరు యి హపరతారకము." అని మాలవ్యాగారు ప్రకటించిరి.

"ముషీరెదక్కన్" పత్రిక సూచన

౨౭వ అబానునాడువెలిన ఆపత్రిక ప్రధానవ్యాస ములో నొకసూచనచేసినది;

ప్రజలనెమ్మదికి ఆటంకము కలుగకుండునట్లు టర్కీ రాజ్యములో నొకకొత్త శాసనము నిర్మింపబడినది. దానిసా రాంశమిది:— గ్రామఫోనులు తమయిండ్లలోపల వాయించున పుడు తలుపులు కిటికీలు మూసుకొనవలెను. వస్తువులమ్మువా రు బిగ్గరగా వీధులలో కేకలువేయగూడదు. టాంబండ్లును మోటారుకారులు బిగ్గరగా గంటలువేయగూడదు. గంటలు అవసరమగా వాయించగూడదు. ఈ నియమములను పాలిం చుటకై కొత్త పోలీసుకూడ నియమింపబడినది.

మన ముషీరుప్పలక కోరునదేమనగా మననగరమునందు ను ఇండియాలోని ఇతరరాజధాని నగరములందును శ్రీఘ్రముగా నూతనమియిటమంచిది అని.

మిల్లునమ్మె జహాంగీరు

అహమ్మదాబాదు సెప్టెంబరు ౩౦—

రాయ ప్రెస్‌మిల్లులో సమ్మెముగిసినది కాని జహాం గీరువకీలు మిల్లులో కార్మికసంఘమువారి సలహాలననుకరించి కార్మికులు పనిలోప్రవేశించుటకిష్టపడినను యజమానులిదివర కేక్రొత్తవారిని నియమించినకారణమున ప్రాతవారిని చేర్చు కొనుటకు నిరాకరించిరి.

కార్మికసంఘమువారు యజమానులసంఘమువారి పిని నయమున జోక్యముకలిగియుకొనవలసినదిగ కోరిరి.

సైనికులకు, గ్రామస్థులకు కలహము

షెయిక్ పురు, సెప్టెంబరు ౨౯:—

రెయిచంద్ గ్రామములో క్యాంపుచేసిన సైనికుల ఒం టెలు తోటలలోనికి విచ్చలవిడిగ పోయి చెట్లుపాడుచేయగా సైనికులఅజాగ్రత్తను తోటయజమానికొడుకు మందలించగా సైనికులతని పెబడికొట్టిరి.

గ్రామస్థులు కుపితులై గొడ్డళ్లతోను ఆయుధములతో నువచ్చిరి.

సైనికులలో ౧౨ మందికి, గ్రామస్థులలో పదుగురకు ను గాయములు తగిలెను.

డెప్యూటీ కమిషనరు, సివిలుసర్జను, పోలీసుసూపరిం టెండెంటు ఆ తోటకివెంటనేవచ్చిరి

హిందికావలెనని ఉపవాసపు బెదరు

బొంబాయి, సెప్టెంబరు ౨౯:—

నగరములో హిందీపాఠశాలలో కార్యదర్శిగాను ఉ పాధ్యాయులుగా పనిచేయుచున్న గుప్తగారు, కార్పొరేష నువారు నగరములో హిందీపాఠశాలల స్థాపింపవలెనని తా ముచేసిన సూచననంగీకరించకపోయిన ఆక్టోబరు ౨వ తేది నుండి ఉపవాసము ప్రారంభించెదనని తెలిపెను:

మ్యునిసిపలుస్కూలు కమిటీసభ్యులు, ఆకమిటీవారి అభిప్రాయము ఆక్టోబరు నెల తేవరకు ఉపవాసమాపియుంచ వలెనని చెప్పుచున్నారు

ఎన్నికలను సామ్యవాదుల నిరసించుట

కాశీ, అక్టోబరు ౧:—

సాంఘికవాదులు అన్న సంపూర్ణానంద గారి అధ్యక్ష తను సమావేశమైరి: ఢిల్లీ, బెంగాలు, బీహారు, సం, రా, బొంబాయి, మహారాష్ట్రము, అజ్మీరు. మధ్యరాష్ట్రము, ఉ త్కళము నుండి ౨౮ మంది ప్రతినిధు సభకువాజరైరి, భా రతశాసనసభఎన్నికలలో కాంగ్రెసు సాంఘికవాదులు పా ల్గొనుసమస్యకు సంబంధించిన ముఖ్యవిషయములనుగూర్చి ప్ర తినిధులు ౨ గంటలసేపు చర్చించిరి.

ప్రస్తుతము భారతశాసనసభఎన్నికలలో పాల్గొనుట మగాను యేర్పడిన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు జాతిస్వా తంత్ర్యోద్యమమునకు తోడ్పడజాలదనియు, మీఁదుమిక్కిలి ఇదివరలోనున్న జాతీయస్వాతంత్ర్యోద్యమమును మాపుమా పుటకు వినియోగపడునని సభవారు తీర్మానించిరి. కాంగ్రె సుతరఫున స్వతంత్రముగాను భారతశాసనసభల అభ్యర్థులుగా నిలచినవారిని తమప్రయత్నములను మానవలెననియు, పార్ల మెంటరీబోర్డుసభ్యులు పనిచేయవలదనియు సభవారు హె చ్చరిక గావించిరి,

కాంగ్రెసు సాంఘికవాద సంఘమువారు ముందుగా అనుమతి పొందనవసరము తప్ప, సాంఘికవాదులు కాంగ్రె సు సంస్థలతరఫున కృషిసలుపవలదనియు. ఆ విధముగా పని యున్నవారు తమ సభ్యత్వములను రాజీనామాల నొసంగవలె ననియు సభవారు తీర్మానించిరి

సాంఘికసిద్ధాంతమును ఆధారముచేసుకొని, దీనితో అను పొత్తుకుద్దేశములో యేర్పడిన జాతీయపక్షమును స భవారు ఖండించుచున్నారు, సాంఘికసమస్య ప్రజాసామా న్యమునకు చెందదనియు. ప్రజలలో అధికసంఖ్యాకుల తొలగిం పుసాధనమును సంపాదించగలిగినచో సాంఘికసమస్య పరి ష్కారము కాగలదనియు సభవారు తీర్మానించిరి

వివిధవర్ణములవారికి సంబంధించిన అస్పృశ్యతసమస్య ను కాంగ్రెసు కార్యవర్గసభవారు పరిష్కారముచేయు తలపె ట్టుట అసమంజసమనియు. అట్టిపని కాంగ్రెసువిధానమునకు విరుద్ధమనియు సభవారుతీర్మానించిరి.

అఖిలభారత కాంగ్రెసుసాంఘికవాదుల సమావేశము బొంబాయిలో ఆక్టోబరు ౨౧ ౨౨ తేదులందు జరుగును

మహాత్మునిసూచన పై సభలో చర్చింపబడవలసిన అవ సరములేదని కమిటీవారు ప్రకటించిన అభిప్రాయముతో సభవారేకీభవించిరి

నాలుగవదుకువారికే కాంగ్రెసుసభ్యత్వము లభించునటుల చేయుటకు మహాత్ముడంతగా పట్టుపట్టెదని సాంఘికవాదుల తోటి సంభాషణవలన యూధిగా తెలియుచున్నది.

కాంగ్రెసుపెండాలులో సాంఘికవాదుల సమావేశము జరుగుటకు కాంగ్రెసుఆహ్వానసంఘమువారు సమ్మతింపనందున సభవారు వీరివైఖరిని ఖండించిరి.

సాంఘికవాదుల అభిప్రాయములను ప్రజలకు తెలియజేయుటకుగాను ఆంగ్లమున వారపత్రిక ప్రచురింపవలెనని సభవారు నిశ్చయించిరి.

చిల్లర సమస్యలను పరిష్కారము చేసినతర్వాత సభను ౧౨ గంటలకు సమాప్తముచేసిరి. నాయకులు ఎవరిదారి వారు వెళ్లిరి.

ఉక్కు పరిశ్రమలో బ్రిటిషువారిపై ఎక్కువ అభిమానము

ఇండియా ప్రభుత్వముపై ఆరోపణ

ఇండియన్ ఫైనాన్సుపత్రిక ఇట్లువ్రాసెను:—

భారతదేశమునందలి ఉక్కు పరిశ్రమయెడల ప్రభుత్వమువారు ఉదాసీనతవహించుచు మొదటినుండియు చివరవరకు వారు బ్రిటిషు ఉక్కు పారిశ్రామికులయెడల అభిమానము చూపుచుండిరి. భారతదేశపు ఉక్కు పరిశ్రమాభివృద్ధికేగదా టారిఫుబోర్డు విచారణ జరపించబడెను. దాంక్షేమమునకేగదా రక్షణపన్నుల విధింప సంకల్పింపబడెను? అట్టిభారత ఉక్కు పారిశ్రామికులకు డా॥ మత్తయిగారి నివేదికలోని సూచనలను ప్రభుత్వమువారు తెలియనివ్వకపోయిరి. ప్రజలందరికిని యెప్పుడు తెలిసెనో తాతాకంపెనీకిగూడ నివేదిక అప్పుడే తెలియవచ్చెను. నివేదిక చదివి సూచనలు గావించుటకు వారికి అవకాశము లేకపోయెను. ఇదియిట్లుండ ఆంగ్ల పారిశ్రామికులయెడల భారత ప్రభుత్వమువారెట్టి వైఖరి నవలంబించిరో గమనింపుడు. మా లండను విలేఖరి బ్రిటిషుఐరను అండుస్టీల్ ఫెడరేషనుయొక్క కార్యనిర్వాహకవర్గసభయొక్క కార్యక్రమమును మాకుపంపుచుండు. దానివలన ఇండియాప్రభుత్వమువారు ట్యారిఫ్‌బోర్డు నివేదికను ఆంగ్లప్రభుత్వమునకు పంపినట్లు తెలియుగలదు. బ్రిటిష్ప్రభుత్వమువారు బ్రిటిషుస్టీల్ ఫెడరేషనులో నధికారియగు ఎలియటుగారిని విచారణలనిమిత్తమై వినియోగించిరి. బహుశః ఎలియట్ గారు అంగీకారము దెలుపుచు బ్రిటిషుఅధికారులకు సూచనలుగావించియుండును. బ్రిటిషు ప్రభుత్వమువారు నివేదికలోని సూచనల నంగీకరించుచు భారత ప్రభుత్వమునకు తెలిపియుందురు. బ్రిటిషుప్రభుత్వమువారు విచారించినమీదట ఇండియాప్రభుత్వము వారికి నిర్ణయములు గావించు నవకాశము కలిగెను. భారతదేశమునందలి పారిశ్రామికుల క్షేమము గమనింపకుండ ఆంగ్లదేశమునందలి క్షేమము గమనింపబడెను. బ్రిటిషుఐరన్ అండు స్టీల్ ఫెడరేషనువారి కార్యక్రమములో నిది లేనిచో మేముకూడ దీనిని నమ్మియుండువారము కాము.

ఇండియాప్రభుత్వ వాణిజ్యశాఖవారు యీక్రింది ప్రకటనము గావించుచున్నారు:—

ఇటీవల ఉక్కు పరిశ్రమకు ఒరిశ్రమకు ప్రభుత్వమువారొసంగిన రక్షణవిషయమై ౧౯౩౬ సం॥ సెప్టెంబరు ౨ తారీఖు ఇండియన్ ఫైనాన్సుప్రకటనలో వ్రాయబడిన వ్యాసమువలన ప్రజలమనములయందు దురభిప్రాయ మేర్పడుటకు వీలుకలదు. కావున ఈదురభిప్రాయములను తొలగించుటకై ట్యారిఫ్‌బోర్డు నివేదిక ముందుగా ఆంగ్లప్రభుత్వమువారికి తెలుపబడలేదనియు బ్రిటిషుఇండియా ప్రభుత్వమువారు నివేదికవిషయమై చర్చ గైకొనబడుటకుపూర్వము బ్రిటిషు ప్రభుత్వమువారివద్దనుండి నివేదికవిషయమై యేమియు సూచనలు వచ్చియుండలేదనియు ప్రభుత్వమువారు స్పష్టపరుపవలసియున్నది. అసలు జరిగినవిషయమిది. ఆచారమునుసరించి ఇండియాప్రభుత్వమువారు ట్యారిఫుబోర్డు నివేదికను ముందుగా ఇండియామంత్రికి పంపిరి. బోర్డుఆఫ్‌ట్రేడువారికి సంగతి తెలిసియుండుటకుగాను ఇండియామంత్రి రహస్యముగా వారికి నివేదికనుపంపెను. విషయము చాలక్లిష్టమైనది. గనుక సమయమువచ్చినప్పుడు ఇండియాప్రభుత్వమువారికి విజ్ఞాపనముచేయవలెనువట్లు బోర్డుఆఫ్‌ట్రేడు వారుశ్రద్ధను బ్రిటిషుఉక్కు పారిశ్రామికులను రహస్యముగా నివేదికనుచూపి వారియభిప్రాయము గైకొనిరి. నివేదిక ఆంగ్లదేశమునందును, భారతదేశమునందును ఏకకాలమున ఆగష్టు ౧౫వ తారీఖున ప్రచురింపబడెను. నివేదికగాని, నివేదికయొక్క సంగ్రహముగాని ప్రచురింపబడుటకు రోజులపూర్వము ఎవ్వరికిని తెలియజేయబడలేదు, జూలై ౨౯వ తారీఖున ఇండియాప్రభుత్వమువారు నివేదికవిషయమై నిర్ణయములుగావించిరి. ఆనిర్ణయములు ౧౫వ తారీఖునను, అనగా నివేదిక ఆంగ్లదేశమునను, భారతదేశమునను ఏకకాలమున ప్రచురింపబడునప్పుడు ఇండియామంత్రికి తెలుపబడియుండలేదు. ఉక్కుయినుము, అధిక..ము ముపై బ్రిటిషుప్రభుత్వమువారు కొంతగట్టిగా ఒత్తిడిమీద ఇండియాప్రభుత్వమువారిసూచన బాధాపడియుండెను. కావున ప్రజలకందరికిని తెలియుటకుపూర్వము బ్రిటిషుప్రభుత్వమువారు గాంటుపకరంగీకరించుటరాలేదు. యీవిషయమునకు గోళకలనియుండెనుకనుక ఇండియాప్రభుత్వమువారిసూచనలను నివేదిక ప్రచురింపబడినతరువాత ఇండియామంత్రి బోర్డుఆఫ్‌ట్రేడు కార్యాలయమునకు తెలియజేసెను. ఇందువిషయమై తాత్కాలికమైన ఒడంబడికకైనను యిచ్చుట బోర్డుఆఫ్‌ట్రేడువారు ఆంగ్లపారిశ్రామికులను ఆలోచింపవలసియుండెను! కావున వారు రహస్యముగా యిద్దరుపారిశ్రామికుల యభిప్రాయమును కనుగొని ఇండియామంత్రిద్వారా భారత ప్రభుత్వమువారికి జూలై ౧౯వతారీఖున ప్రత్యుత్తరమంపిరి. ఇందువలన జూలై ౭వతారీఖున ఇండియాప్రభుత్వమువారుచేసిన నిర్ణయములను మార్పుకరయే భారతశాసనసభలో ౨౫తారీఖున వారుబిల్లుప్రతిపాదింప వీలయ్యెను. కావున నివేదికయొక్క సంగ్రహము ఆంగ్లపారిశ్రామికులకు ముందుగా తెలుపబడెనను ఆరోపణమునకు ఆధారములేదు. జూలై ౧౭తారీఖున నివేదిక ప్రచురింపబడుటకుపూర్వము ఆంగ్లదేశములో కొందరికి నివేదికయందలివిషయములు తెలిసియుండెనను ఆరోపణలో కూడ నాధారములేదు. భారతదేశమునందలి పారిశ్రామికులకంటె ఆంగ్లదేశమునందలి పారిశ్రామికులకు త్వరగా విజ్ఞాపనముచేయుటకు అవకాశము కలిగెనను ఆరోపణలో కూడ సత్యమేదియులేదు. భారతపారిశ్రామికులనుండి విజ్ఞాపనము జూలై ౧౯వతారీఖున ప్రభుత్వమువారికి చేరెను. ఆఫ్‌ట్రేడువారినుండి విజ్ఞాపనము వచ్చుటకు రెండురోజులు ముందు భారతీయులనుండి విజ్ఞాపనము చేరెను. ఇంకొకటి ఇండియాప్రభుత్వమువారికెవ్వరును ఒత్తిడిచేయలేదని ఈసందర్భమున ప్రభుత్వము వారుస్పష్టము చేయవలసియున్నది. అందునను ఫిస్కల్ ఆటానమీ కన్వెంషన్ప్రకారము వర్తించిరి. ఇండియాప్రభుత్వమువారి నిర్ణయములు వెలుపలివారి యొత్తిడియేమియులేకనే చేయబడెను. బిల్లువిషయమై సెలెక్టుకమిటీలో చేయబడినమార్పులకంటె యెక్కువమార్పు లెప్పుడును యెవ్వరిచేతను చేయబడియుండలేదు.”

స్వరాజ్య యత్నమును విరమించను

వల్లభాయిగారి ఉత్సాహము

„మేము ఓడిపోలేదనిగాని హతాశులమైతిమనిగాని మీరుతలపవద్దు. స్వరాజ్యముకొరకు ప్రారంభింపబడిన సన్నాహము స్వరాజ్యము వచ్చువరకును జరుగుచునే యుండును. బార్డోలీలో స్వరాజ్యశిక్షణమును గుజరాతు విద్యాపీఠభవనమును దొరతనమువారింకను మనకీయలేదు. కాంగ్రెసువారు స్వరాజ్య సన్నాహమును విరమించినను నేను విరమించను ఒకసారి మేల్కొలుపబడిన ప్రజలు మరల నిద్రపోరు” యని బొంబాయిలో కాంగ్రెసుహౌసులో జరిగిన సభలో జాతీయ పతాకము నెత్తుచు వల్లభాయిగారనిరి

తాంబూలమువలన నోటిలో రాచకురుపు

డాక్టరు ఆరుగారి అభిప్రాయము

తేయాకుతోటలలో పనిచేయువారిలో ౯౦ వేలమందిలో ఒకనికిని. సింహళములోను ద్రవిడకేరళ మండలములలోను ౫౦౦౦ లలో ఒకనికిని నోటిలో రాచకురుపు కలుగునని పరీక్షవలన తేలినది. రాసున్నముకంటె గుల్లసున్నమునకు ఘాటు అధికము గుల్లసున్నమును చవకరకపుపచ్చి పొగాకునుగూడ వాడినచో ఘాటుమరింత అధికమగును దక్షిణజిల్లాలలోను సింహళములోను గుల్లసున్నమును తమలపాకులకు రాసి దానితో పచ్చి పొగాకుచేర్చి నమలెదరు వారిలో చాలమందికి నోటిలో రాచకురుపులు కలుగును ఇండియాలో యితర ప్రాంతములలో రాసున్నమును వాడెదరు వక్కలును తమలపాకులును హానికరములు కావులని డాక్టరు ఎ. ఏం. ఆరుగారు తెలిపిరి.

(ఆంధ్ర)

మాటలరోగము

కొంతమందికి నిద్రరోగము వచ్చుచుండును. వారు కొన్నిసంవత్సరములపాటు అహర్నిశలు నిద్రపోవుచునే యుందురని పత్రికలలో చదివియున్నాము. కాని మాటలరోగమునుగూర్చి యిదివరకు వినలేదు. జోహాన్సుబర్గులో యున్నయొకడు హోటలుప్రక్కను నడుపువాడు వయసు ౩౫ యేండ్లు. అతనికి మాటలరోగము వచ్చి దానివలననే మృతినొందెను. ౧౧ రోజులు ఆతడు రాత్రింబగళ్లు విరామములేకుండ మాటలాడుచుండెను. అతనిని డాక్టరులు పరీక్షచేసిరి. మెదడులో క్రిందిభాగము (ఎన్సిఫలన్) చెడిపోయినదని చెప్పిరి.

(ఆంధ్ర)

కడపటి వార్తలు

గాంధి జన్మోత్సవమునకై రూ ౨౦౦౦ ల జమానతు

హరిజన సేవక సమితి ఉత్సవము నేమానుట

౨ అక్టోబరునాడు జరుగవలసిన ఈయుత్సవము జరుపుటకు ప్రభుత్వమువారు రెండువేలరూపాయల నగదుజమానతు కోరినందున హరిజనసేవకసంఘమువారు సభజరుపలేదు

—

మహమ్మదుచెప్పుటచే చంపితిని

నాతురాం హంతకుని వాఙ్మూలము

కరాచి సెప్టెంబరు ౨౯ —

"ఇస్లాముయొక్క చరిత్రము"ను వ్రాసినమహరాజ్ నాథురాం జుడిషియల్ కమిషనరు కోర్టులో క్రూరమైన హత్యగావింపబడి యుండిరి. దానినిగూర్చి రహస్యమునుబయల్పరచుటకు కరాచిపోలీసులు పూరంతయు వెదకుచున్నారు. తటస్థులైయున్న నేరస్థులను పట్టి దండింప వలయునని సి ఐ డి ఉద్యోగియగు ఖాన బహదూర జె ఆర్ సుఖియా గారు నిర్ణయింపబడిరి

నిజహంతకుడు వెనువెంటనే బంధితుడయ్యెను. అతని యొక్క విచిత్రవాఙ్మూలము యిట్లున్నది.

"నాపేరు అబ్దుల్ క్యాంపరాను పంజాబులోని హజరాజిల్లావాడి ౧౩ రోజులనాడు కరాచికివచ్చితిని సెప్టంబరు ౧౫ వతేదిఒక మసీదులో ప్రార్థనలకుపోయి యుంటిని మృతుడైనవాడు మామతమును దూషించినట్లు అచ్చటచెప్పబడెను అతని చంపవలసినట్లు మాలో అగుపడిన మహమ్మదు చెప్పెను మరునాడునేను ౧౬ అంగుళముల పొడుగుగల కత్తినికొంటిని. మహరాజ్ నాతురాం గారినేగాక "సాంసార్ సమాచార్, సింధుసమాచార్"ను పత్రికలసంపాదకులగూడ చంపసమకట్టియుంటిని వీరి పత్రికలలో మామతప్రవక్తను వీరు నిందాదూషించుచుండిరనివింటిని కోర్టులోఎవరో అన్యుడైనవానిని నాకుగుర్తుచూపిరి వానిప్రక్కనదే నేనుపోయి కూర్చుంటిని నాతనిఁ వేగముగ బయటికిలాగివానిపీపున గ్రుచ్చితిని అతడొకకేకవేసి లేవప్రయత్నించెను అప్పుడు మరలవాని పొట్టలో నేనేపొడిచితిని"

"సాంసర్ సమాచార్" "హిందూ" పత్రికలుతమ ప్రధానవ్యాసములందు నవాబురీణులగు వారు తెరచాటున గొప్పకుట్రపన్ను చున్నారని, తెల్పుచున్నవి .సింధు అబ్జర్వరు, "డెయిలిగజట్టు"ను రాజధానిలోని ప్రధాన వ్యాయస్థలమునందే పోలీసులముక్కు క్రిందనే యింతదారుణకార్యము జరిగినందులకు వెఱగందుచున్నది. నిజమైనవి పడవలయునని అవ్రత్తలు ప్రభుత్వమును ప్రార్థించుచున్నవి సింధు రాజ్యనిర్మాణ ఖిలాఫ వదకుమనుమ ౨ జపలనిఫికి తంపుపబడెను. నంగడల చికొన్న క్రమ్మెనని హిందువులు ఉద్రేకపరిం జాగరిగనుండుడని పోలీసుల హెచ్చరింపబడిరి

—

కొచ్చినులో నిప్పుపెట్టెలయాజ్ఞ

కొచ్చిన్, సెప్టంబరు ౨౭ —

౧౯౩౪ సం॥ అక్టోబరు ౧ వతేది సాయంకాలము ౬ గంటలలోగా నిప్పుపెట్టెల వర్తకులు తమవద్దనిల్వయున్న సరకు సంగతిసందర్భములు యెక్సయిజ్ కమీషనరు కెరిగించి. డిక్లరేషను దాఖలుచేయవలయును అటులచేయకున్నచో సరకును ప్రభుత్వము స్వాధీనపరచు కొనగలదనియు, కొచ్చిను దివాను ప్రకటించిరి

ప్రభుత్వమువారీసరకు విషయమయి వేరొక ప్రకటన గావించెదరు ప్రకటన వెలువడువరకు వర్తకులీ సరకునమ్మక యుంపకూడదని కూడ దివాను హెచ్చరిక గావించెను

—

నాగపూరు మ్యునిసిపల్ ఎన్నికలలో స్త్రీలఉత్సాహము

నాగపూరు, సెప్టంబరు ౨౯ —

ఇచ్చటి మ్యునిసిపల్ ఎన్నికలలో స్త్రీలుచాల ఉత్సాహము కనబరచుచున్నారు కొంతిపేపటవరకు ఉద్రేకము ప్రబలియుండుటచే వోట్లనొసగు స్థలములలో ప్రత్యేకపోలీసుఏర్పాటులు చేయబడెను. ఇరుపక్షముల ఎలెక్షనుఏజెంట్ల మధ్య వాగ్వాదమేగాని కొట్లాటలేమియు జరుగలేదు నగరపోలీసు సూపరింటెండెంటగు రాయిసాహెబు పరమేశ్వరదయాళుగారు వోటుస్థలముల నన్నిటిని పరీక్షించుచుండిరి.

—

పోలీసుల నెదిర్చిన ముస్లిం జమీందారుడు

—

లాహోరు, సెప్టెంబరు ౨౯ —

గణేశపూర్ ముస్లిమ్ జమీందారు, అతనిబంధువులు నలుగురు పోలీసువారిని కొట్టినందులకు అరెస్టుచేయబడిరి గణేశపూరుగ్రామములోనున్న బందిపోటువారిని పట్టుకొనుటకై పోలీసువారు జమీందారునింటిలోనికిపోయిరి అచ్చటనతడు దాగియుండెనని అనుమానముపై నట్లుచేసెను,

జమీందారుడు అయుధముగొని పోలీసుపార్టీపైబడెను పోలీసువారు తుపాకులను కాల్పవలసివచ్చెను. కాని ఎవ్వరికి అపాయముమాత్రము కలుగలేదు

చీకటిపడినతరువాత వచ్చుటవలన పోలీసు వేషముతో వచ్చిన దొంగలనితానుభ్రమపడితినని జమీందారుడు చెప్పెను

—

ఆయుర్వేద వైద్యులకు పాశ్చాత్య వైద్యులతో సమాన హక్కులు

—

బాధ్యగ్రస్తుల రోగములనుగురించి బరోడా ఆయుర్వేద కళాశాలయొక్క భారతీయ ఆయుర్వేద భిషగ్వరులిచ్చు సనదుల తమ గవర్నమెంటు పెద్దఆఫీసులందరు నంగీకరించవలసినదని బరోడా గైక్వాడు మహారాజాగారొక ఫర్మానా జారీచేయించిరి యీసనదులకు పూర్వము ఇంగ్లీషువైద్యశాఖవారిచ్చు సనదులంత గౌరవముండవలెనని మహారాజాగారీ ఫర్మానాను జారీచేయించిరి యీసందర్భములో ఒక ముఖ్యవిషయము గమనించవలసియున్నది సమర్థతగల భిషగ్వరులను పూర్వ, పాశ్చాత్యరీతుల తరిఫీదుచేయించు కళాశాల గుజరాతున కంతయు నిదియొక్కటియే

—

కపుర్తలలో 'యుద్ధసంఘము'

—

కపుర్థలసంస్థానములో "హిందుసిక్కుల" యుద్ధసంఘము ప్రస్తుత ప్రభుత్వపాలక విధానముపై ఆందోళనము సల్పుటకు స్థాపింపబడినది డాక్టరు నరతిజనసింగుగారు సర్వసేనానాయకులుగా నియమింపబడిరి

సర్ అబ్దుల్ హమీదు ప్రధానమంత్రిగారు, తాత్కాలికముగా జరుపు వాగ్యాచర్యలు నిష్ఫలములైనవి

—

హిందూదూషక పత్రికనుండి జమానతు

లాహోరులోని, "సికోసత్" పత్రికా సంపాదకుడును, ప్రైవుద్రణాలయ యజమానియు తమపత్రికలో హిందువులదూలనాడు వ్యాసమును ప్రకటించినందున పంజాబు ప్రభుత్వమువారు, వారిని జమానతు దాఖలు జేయకోరిరి

—

కాంగ్రెసు అధ్యక్షతను రాజేంద్రగారంగీకరించుట

—

రాబోవు బొంబాయి కాంగ్రెస్ సభాధిపత్యమునకు బాబు రాజేంద్రప్రసాదుగారు అంగీకరించిరని తంతిద్వారతెలియజేసిరి

౨౨ అక్టోబరునాడు బాబు రాజేంద్రప్రసాదుగారు "కల్యాణ"నుండి ప్రత్యేకభోగబండి ద్వార బొంబాయి కాంగ్రెసుసభకు రాగలరని తంతివార్త తెలుపుచున్నది

—

కాంగ్రెసు నగరము

౧౫ అక్టోబరునకు కాంగ్రెసు నగరమున పూర్తికాంబడగలదని నమ్మిక

—

బొంబాయి కాంగ్రెసుకు గాంధిగారి హాజరు

—

వల్లభాయ్ పటేలుగారు గాంధిగారితో బొంబాయి కాంగ్రెసుకు రాగూడదనియు చెప్పిరని తెలిసినవిషయమే. కాని ఇపుడు కాంగ్రెసుకమిటి ప్రకటనలాఖువారి ప్రకటనవల్ల గాంధిగారు కాంగ్రెసుకురారను అనుమానముపోవుచున్నది.

౨౦ అక్టోబరుకు గాంధిగారు బొంబాయి రానున్నారనియు వారి ఆగమనసందర్భమున కాంగ్రెసుఆహ్వానసంఘమువారు ఏలాటి యాడంబర సన్మానములను జరుపవలదనియు లేనిచో వారిఆరోగ్యము భంగముకాగలదనియు వారి ప్రకటనలోగలదు

—

సింహళము ముల్కీ ఆందోళన

—

కొలంబో సెప్టంబరు 29

సింహళమున భవిష్యదుపరాకారముపై సింహళ వాసికా ఐచ్ఛికభటదళమును ఏర్పరుపనుద్దేశింపబడియున్నది దానివిషయమై ఒకశాసనసమావేశమున సింహళీల ప్రవేశమునుగూర్చి యీమధ్యచర్చజరిగియుండెను. తత్ఫలితముగా సింహళీలలో కొన్నిసంఘములు రోషాద్దీపితములై యున్నవి

భవిష్యదుపయోగార్థమై వెలయబోవు వాలికొదళమున సింహళీలను అధికారపదవులకు అందకుండునటులు చిత్తుచట్టములోని నిబంధనలు జేయుచున్నవని కొందరు సభ్యులువాదించిరి సభాధ్యక్షులయొక్క ప్రధానకార్యదర్శి అవిషయమును విశదపరచుచు అ వాలికొదళమునందుసింహళీలు ఉన్నతోద్యోగులుకాకుండుట నుద్దేశింపలేదని చెప్పిరి ఆయినను ముఖ్యముగా ప్రారంభదశలో యూరోపియను యుద్యోగుల నేవార్థించిగైకొనవలసియున్నది ప్రస్తుతము సింహళీయులోని యూరోపియను కాపురస్థులలో అపనులు చక్కగ తెలిసినవారున్నారు.

—

గాంధి జన్మోత్సవమునకై

మద్రాసు కార్పొరేషనుపని చాలించుట

—

అక్టోబరు ౨వతేది మద్రాసు కార్పొరేషనుసభలో గాంధిమహాత్ముని ౬౬వ జన్మదినోత్సవ గౌరవార్థమై సభనాపుటకు సత్యమూర్తిగారు తీర్మానముతెచ్చిరి నారాయణసామి చెట్టిగారు [సభ్యులు] అసభ మరొకవిషయము చేయుటకై కూడదనిరి మేయరుగారు సభనాపు తీర్మానముపై ఉపన్యాసములు కూడదనుట నే వోట్లుగైకొనగా సత్యమూర్తిగారి తీర్మానమే నెగ్గి సభ చాలింపబడెను.

—

ఖద్దరుకే సహాయమవసరము

—

సర్దారు పటేలుగారి ఉపన్యాసము

అహమ్మదాబాదు అక్టోబరు౧ —

సర్దారు వల్లభాయ్‌పటేలుగారు నేటిసాయంకాలము కాంగ్రెసుమందిరమున సుమారు ౧౫౦మంది కాంగ్రెసుసభ్యులతో చర్చించిరి బొంబాయి కాంగ్రెసులో నిర్ణయింపబడు కార్యక్రమమును కొనసాగింపవలెనని వారినికోరిరి గుజరాతు తినపేరువలన గణించినకీర్తికి నిలబెట్టుకొనవలెనని కోరిరి

సాంఘికవాదులనుగూర్చి చెప్పుచు, వారు అనవసరముగ ద్వేషము కల్పింపరాదనియు, గుజరాతులోనివారు కాంగ్రెసు కార్యక్రమమును కొనసాగించుటకే తోడ్పడవలెననియు కోరిరి

నేటిసాయంకాలము జ్యోతి సంఘమునందు స్త్రీలసభలో ఉపన్యసించుచు సర్దారు వల్లభాయి పటేలుగారు వారుమిల్లుపస్త్రములకై ప్రచారము చేయుచున్న మిల్లు యజమానులు గొప్పవారనియు వ్యాగ్రామమువంటి యితర సంఘముల సహాయములేకుండగనే తమ వస్త్రములను అమ్ముకొనగలరనియు, పేదవారిని పోషింపవలెనని కొందరు ఖాదీసంఘ యీసంఘమువారు ఖద్దరుధరించి తోడ్పడవలెననియు కోరిరి బొంబాయి మిల్లుయజమానులు, అంకితమైరి ఒడంబడి. గనుక్క తెల్పుచు స్వలాభమునకైయు దేశలాభమునకు త్యాగము చేసినవారికి సమ్మెటు తోడ్పడగలమనిరి

—

నిషేధపుటుత్తరువు

జంషెడ్‌పూర్, సప్టంబరు ౨౯ —

జంషెడ్ కార్మికుల ఫెడెరేషనుయొక్క కార్యదర్శియు, దరిసెజరువగు నంకార సింగుకు ప్రవేశింపు ఖానిక్లు గర్త్ ఱయాన్ని ఏహాదు పట్టిపసిప్పించుటచట్టము ప్రకారము జిల్లానుండివెడలిపోయి లెరిగి రాకుండునటులుత్తరువుచేసిరి

—

భారతదేశపు వ్యవసాయము

పి. ఎస్. రామచంద్రరావు కారేపల్లి

గతవ్యాసమునందు మనవ్యవసాయపరిశ్రమభారతీయ నష్టదాయకముగుటకు ముఖ్యకారణములగు అంతర్విభజనమును గురించియు, సాగునకావశ్యకమగు సాంకేతిక పరిజ్ఞానమును గురించియు చర్చించియుంటిమి ఇక నీవ్యాసమున మిగిలిన కారణములను గురించి విమర్శించెదము

అవసరములకు జాలినిపెట్టుబడి లేక పెట్టుబడి హెచ్చు వడ్డీపైన

భూమి పాటకపుజనములకుండెను ఈ సమస్య ముఖ్యతరమైనది వ్యవసాయపరిశ్రమకు సంవత్సరము పొడుగునను వ్యయమునకేగాక, భూమియొక్క స్థితిని శాశ్వతముగ నభివృద్ధిపరచుటకును, పెట్టుబడి అవసరములనుబట్టి ఆలస్యము గాక వెంటనే పెద్దమొత్తములలో గావలసియున్నది ఇతర పరిశ్రమలకువలె హెచ్చులాభముల నియజాలవిడగుటచే, వ్యవసాయము ఈపెట్టుబడికి హెచ్చువడ్డీ నియజాలదు ఈదేశమున వ్యవసాయపరిశ్రమవృద్ధిజెందవలెనన్న, చాలినంత పెట్టుబడి చవుకవడ్డీకి దొరకుటకు అవకాశము లేర్పడవలెను రాష్ట్రీయబ్యాంకింగు విచారణకమిటీలు రైతులకు నేడుదొరకు పెట్టుబడి చాలినంతగలేదనియు, నదియు హెచ్చువడ్డీలపైననె దొరకుచున్నదనియు స్పష్టముగా ఋజువుచేసినవి సాధారణముగ నీవడ్డీరేట్లు ప్రతిశత ప్రతిసంవత్సరము ౧౨ నుంచి ౧౮ వఱకున్నవి ఇంత హెచ్చువడ్డీని జయప్రదముగ నడుపబడుచున్న యంత్రపరిశ్రమలే భరింపజాలవన్న, ఇక వ్యవసాయమునంగల వేరుగ నుడువ నవసరములేదు ఇట్లు హెచ్చువడ్డీకి ఋణము లొసగవలసియుండుటవలన, రైతులు భూమిస్థితిని బాగుపరచనట్టుంచి, సాంవత్సరిక వ్యయమునకు చాలినంతధనము నప్పుగగొని తెచ్చుటకును వెనుకాడెదరు తెచ్చిననువడ్డీయు, నితరవ్యయములుపోగ జీవనకు జీవనమునకేమియు మిగులదు ఇట్లేమియు మిగులకుండుటచే రైతులు తమస్వంతధనమేమాత్రమును, పరిశ్రమాభివృద్ధికి వినియోగింపజాలకున్నారు ఇందువలన ఎక్కువఋణము చేయవలసియుండుటయు, పెరిగిపోవుచుండు వడ్డీని అసలును దీర్పజాలనివారగుటచే ఇంకను ఎక్కువగ ఋణబాధగ్రస్తులగుటయు సంభవించుచున్నది ఈస్థితినివారించుటకుపాయము, రైతులకు పెద్దమొత్తములు చవుకవడ్డీకి లభించుటకవకాశములు కల్పించుటయె

వ్యావసాయిక ఋణభారము

ప్రస్తుతకాలమున మనరైతులు తాముగొని తెచ్చిన ఋణములపైనేగాక తమతండ్రితాతలనాటి ఋణములపైనను హెచ్చురేటు వడ్డీలీయవలసియున్నారు తరములనాటి దై పేరుకొనిపోయియున్న ఋణభారము మనదేశపు బీదరైతుల స్వల్పమగు ఆదాయమునందెక్కువభాగమును గాజేయుచున్నది. అందువలన వారితమయభివృద్ధికవ ఏమిగాకప్ప చేయలేకున్నారు భారతదేశపు వ్యావసాయిక ఋణభారము ౬౦౦ నుంచి ౧౦౦౦ కోట్లరూపాయలవఱకుండునని పలువురచయంచనావేయబడినది చిన్నసంఖ్యయగు ౬౦౦ కోట్లే, నిజమనుకొని, నూటికిసంవత్సరమునకు ౧౨ వడ్డీ రేటుతో లెక్కించినయెడల వడ్డీమాత్రమే సంవత్సరమునకు ౭౦ కోట్లరూపాయలక్కయు కించిత్తైన రైతుల కర్షోత్పాదనమునందు నాడుబడని నిర్లక్ష్యయమనియు, జాపకముంచుకొనినయెడల ఈ ఋణభారము మనరైతులనెంతగ కుంగదీయుచున్నదో గ్రహింపగలము ఎంతయోచించినను ఈ సమస్యాపరిష్కారమునకు దారితెన్నుఅగుపడదు, సులభమగు గ్రామీణదివాలాచట్టమునొకదానిని నిర్మించి రైతుల ఋణభారమును తగ్గించుటయు వారియాదాయమును వ్యవసాయపరిశ్రమాభివృద్ధికి వినియోగపరచుటకవకాశములను గల్పించుటయునే యీచిక్కును విడదీయగల సులభోపాయముగ గన్పించుచున్నది

సాంఘిక మతాచారములు

మనరైతుల హీనమగు ఆర్థోత్పత్తికి వారి సాంఘికమతాచారములును గారణములైయున్నవి ప్రశస్తమును శాకయునగు ఎముకలపొడిని మలమూత్రముల నెరువుగ వాడుటకసహ్యమును, గోవులయందలి గౌరవముచే, యెద్దులబీళములు తీయించుటకు సంకోచమును, నిరుపయోగకరములగు వయస్సుమీరిన పశువులను పోషింపవలసియుండుటయు, నీరీతిగ దమస్వల్పాదాయమును బూర్తిగవ్యర్థపుచ్చుటయు, వివాదుకుదాహరణములు ఇంతేగాక ఆచారమునననుసరించి వివాహాది శుభకార్యములకును శ్రాద్ధాది అపరకార్యములకును హెచ్చువడ్డిపై ఋణముల జేసియైనను మనదేశస్థులు విశేషధనమును వ్యర్థపుచ్చుచున్నారు వ్యావసాయికజనులీ దుష్టఫలితములనుండి తప్పించుకొనవలెననిన వారిలోనంతు విద్యావ్యాప్తికెక్కువ ప్రోత్సాహముగల్పించుటతప్ప వేరుపాయములేదు.

లాభదాయకములగు విక్రయ సౌకర్యములు లేకపోవుట

మనరైతులక్షీణతకు పంటను లాభకరముగ విక్రయించుటకై తగుసౌకర్యములు లేకపోవుటయు నొకముఖ్యకారణము రైతులలాభములను మధ్యనే ఎగురగొట్టుకొనిపోవు మధ్యవర్తులనేకులని మనకు తెలిసినవిషయమే మార్కెట్టునందు వచ్చిన ధరయందొకభాగము మాత్రమే మనరైతులు పొందగలుగుచున్నారు బొంబాయిరాష్ట్రీయ బ్యాంకింగు విచారణకమిటీవారిచె తయారుచేయబడిన, దిగువవివరములు రైతులలాభములు మధ్యవర్తులదారిపడి యెట్లు క్షీణించుచున్నవో తెలుపుచున్నవి

పంటను ఉత్పత్తిచేయు రైతు

గ్రామమందలి వర్తకుడు	సంచారముచేసి పంటనుకొనుగోలు చేయు ఏజంటు	సహకార విక్రయ సంఘము
క్రోకయద్వారా మార్కెట్టు	మధ్యవర్తి (ఒకడు లేక ఎక్కువ)	ఎగుమతిదారుడు మిల్లు యజమాని లేక ఏజంటు
మధ్యవర్తి (ఒకరు లేక ఎక్కువ)	కమీషన్ ఏజంటు	
బొంబాయియందలి కమీషన్ ఏజంటు (ఒకరులేక ఎక్కువ)		

ఎగుమతిదారుడు మిల్లుయజమాని లేక వర్తకుడు

ఈరీతిగ లాభములయొక్క విశేషభాగము ననుభవించెడి మధ్యవ్యక్తులను లోపింపజేయుటకు కొందరు విక్రయసంఘములకు రైతుసైన్యల నేర్పరచుటయు మరికొందరు సహకారవిక్రయసంఘముల వ్యాప్తియు లాభదాయకముగా నుండునని సూచించియున్నారు ప్రభుత్వమువారు రైతుల అభివృద్ధిని దృష్టియందుంచుకొని, మార్కెటింగు ఆఫీసరుల నేర్పరచుటయు నుపయోగకరముగనే యుండును

ప్రభుత్వమువారి వ్యవసాయశాఖ

ఈశతప్రారంభమునుండియు ప్రభుత్వమువారి వ్యవసాయశాఖ స్థాపింపబడి పని చేయుచున్నది ఆశాఖ ఎక్కువపంటనిచ్చెడు విత్తనములను గురించి పరిశోధనలు జరుపుటయు నా ప్రచారముచేయుటయును జేయుచున్నది దీనికనుబంధముగ నేర్పరుపబడిన పశువైద్యశాఖ విశేషకష్టము చేయగలయెద్దులను ఎక్కువపాలీయగల యావులను గురించి పరిశోధనలు జరుపుచున్నది కాని ఆశాఖలయందలి గొప్పలోపమేమన, నిప్పజా సామాన్యముతో నెక్కువసంబంధము గలిగియుండుటలేదు చేయవలసియున్న పనిలో జేర్చిన ప్రభుత్వశాఖలుచేయుచున్నపని అత్యల్పముగ నున్నది రైతుల ఋణభారమును తగ్గించుటకును వ్యవసాయాభివృద్ధికి సాయపడుటకును ప్రభుత్వమువారు చౌకవడ్డీపైన పెట్టుబడి లభింపజేయుటకు, తక్కావిమొదలగు చట్టములను నిర్మించియున్నారు కాని రైతులు విద్యావిహీనులగుటవలనను ఆఋణములు లభించుటకై ప్రభుత్వ కార్యస్థానములందు నెలలతరబడి తిరిగి యుండి ప్రయత్నింపవలసి యుండుటవలన నీచట్టములు రైతులకంత ప్రయోజనకారులుగ లేవు

పరిశ్రమయొక్క భావ్యాభివృద్ధి

ప్రభుత్వము వ్యవసాయ పరిశ్రమయొక్క ఫలవతమువృద్ధిబొందించుటకును, ప్రజా సామాన్యముయొక్క కొనుగోలుశక్తి నెక్కువజేయుటకును, సంపూర్ణముగ వ్యవసాయానుకూలమగు జాతీయవిధాన మావశ్యకము. మనవ్యవసాయశాఖామంత్రులు పూనుకొనినయెడల నవీనపద్ధతులతో లాభదాయకమగు వ్యవసాయపరిశ్రమను నిర్మించగలరు ఉదాహరణముగ ప్రభుత్వము మార్కెటింగు ఆఫీసరుల నేర్పరచియు, వ్యవసాయానుకూలమగు రైల్వే రేట్లను నిర్ణయించియు, గోడౌనులు నిర్మించియు, అవోకులనుచితముగ లభింపజేసియు గ్రామజనుల విద్యావ్యాప్తికి సౌకర్యముల నేర్పరించియు ఈపరిశ్రమకత్యావశ్యకములగు గానుగపిండి మొదలగు వస్తువుల ఎగుమతిని నిషేధించియు, తాముచ్చు ఋణముల సులభముగ లభింపజేసియు భూమి తనఖాబ్యాంకుల స్థాపనకు సాయపడియు భూమిచిన్నతునకలుగ విభజింపబడక ఏకఖండముగ నుండునట్లు చట్టము లనిర్మించియు, భారతదేశపు పరిశ్రమ లన్నింటియందును ముఖ్యాతిముఖ్యమగు వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి దోహదమివ్వవచ్చును.

ప్రజలు ఎంతటి అదర్శప్రాయమగు ప్రభుత్వమైనను ప్రజల సహాయములేనిది, ఈకార్యభారమంతయు ఒంటరిగ నిర్వహింపజాలదు భారతదేశపు రైతు విద్యావిహీనుడు. మూఢసాంఘికమతాచారములకు దాసుడు ఈతీవ్ర పరిస్థితుల నెదుర్కొనుటకుగాను, ఆధునికవిజ్ఞానశాస్త్రముల నుపయోగించుకొనుటకును ప్రజలసహకారాభిమానములు అత్యవసరము అందులకు రైతుల కష్టసుఖములే తమవిగ నెంచుకొనుడు, త్యాగబుద్ధితో తమకాలమును శక్తిని గ్రామీణులవిద్యాభివృద్ధికి వారి బాధనివారణకు వినియోగింపగల మానవసేవా కాంక్షులగు స్వార్థత్యాగులు బయలుదేరవలసియున్నారు నేడుమనము త్యాజ్యకర గ్రామజనులవిద్యయేయున్నది ఇది ప్రజల మనఃపూర్వకసహాకారమువలననే నెరవేరును యీకార్యక్రమాచరణమునకు విద్యార్థులేయెక్కువగ తగియున్నారు తగినవిధానమును నిర్ణయించి మనవిద్యార్థుల సెలవుదినములను విసర్జనార్థానుష్ఠానమునకు వినియోగించుకొనగలిగినచో కొన్నాళ్ళకు గ్రామజనులనుండి యీప్రచారకులు వారిస్థానమున పనిచేయుటకు సిద్ధముచేయబడి సుమారు ౧౦-౨౦ సంవత్సరములలో బ్రిటీషుభారతదేశముయొక్క నాలుగులక్షల గ్రామములప్రజల అవిద్యాంధకారమును మటుమాయమగునట్లు సందియములేదు. కాని ఈబహుముఖమగు కార్యాచరణము భారతప్రజలయొక్క మనఃపూర్వకమగు సేవ, ఆర్థికసహాయము, సహకారాభిమానములుండినపుడే సాధ్యమగును

గ్రామజనులచే గృహపరిశ్రమవలన తయారుచేయబడు వస్తువుల నభిమానించుటవలనను, భారతదేశపు వ్యవసాయాభివృద్ధికవకాశమున్నది ఈపల్లెటిపరిశ్రమలన్నింటియందును రాట్నముమగ్గము వలన నూలుకడుకుట బట్టలుచేయుటయే ముఖ్యమును అనుకూలమైనదిగ నున్నది ఖద్దరు ఆదర్శప్రాయమగు గృహపరిశ్రమకొ ఇందుకప్రియమగుటచే ఎక్కువకొనుగోలుశక్తిగల పట్టణవాసులే,దీనినికొని వాడగల శక్తిగలవారైయున్నారు మిల్లుబట్టల యంత్రాలయము లీదేశమునుండి తుడిచిపెట్టుకొనిపోవలెనని ఎవరునుకోరరు కాని అకటమాడుచుండు దరిద్రులను నిరుద్యోగులనను, అసంఖ్యాకులగు భారతజనులాక్రిక స్థితిదాగుపడి, వారికొనుగోలుశక్తి లేశమాత్రమైన నెక్కువకావలెనననిచో, నదిపట్టణవాసులు గ్రామజనులచే సిద్ధముచేయబడినఖద్దరునుకొని వాడుటవలననే సాధ్యపడును నేడుమనదేశమున గ్రామజనులు సాంవత్సరమునందారునెలలు నిరుద్యోగులైయున్నారు దరిద్రులగు గ్రామజనులు ధనికులగు పట్టణవాసులయుపయోగార్థము ఖద్దరును తయారుచేయుటవలనను, పట్టణవాసులు తమదరిద్రసోదరప్రజల యుపయోగార్థము చవుకయైనమిల్లుబట్టలతయారుజేసి విక్రయించుటవలననే, ఈదుర్భరనిరుద్యోగసమస్య పరిష్కరింపబడునని యూహించుటకవకాశమున్నది

భారతదేశపు వ్యవసాయ పరిశ్రమయొక్క భావిఅంతఆశాజనకముగాదు ఇచ్చటి కృషీవలులు ఇతరదేశములకంతమాత్రము దీసిపోరు అయినను ప్రతికూల పరిస్థితులవలన, మనవ్యవసాయము క్రమముగ క్షీణించుచు నష్టదాయకముగనున్నది ఇచ్చటి వ్యవసాయకులందరు నిరుపేదలు వారి స్వల్పాదాయము తమప్రాణముల జేర్చియుంచుటకుమాత్రము సరిపోవును తండ్రితాతలనాటిదగు ఋణభారము ప్రతిసంవత్సరము పెరుగుచునే యుండును పంటబండని సంవత్సరము వారల కాధారమేమియులేదు వారు ప్రతిసంవత్సరమును వ్యవసాయమునకవసరములగు ఖర్చులు సైతము భరింపలేరు. హెచ్చువడ్డీపైన ఋణములు దొరకును కాని ఇట్లు ఋణములు తెచ్చిచేసిన వ్యవసాయము లాభకరముగాదు ఇకవారు సేద్యముచేయు భూములు కొద్దిపాటి విస్తీర్ణముగల చిన్నఖండములు. సహకారసంఘములును, భూమి తనఖాబ్యాంకులును, చాలినంత పెట్టుబడిని చౌకవడ్డీకి అర్పణముచేయజాలవు భూముల అంతర్విభజనము నిషేధించి, ఏకఖండములుగా జేయుటకు నిర్మింపబడు శాసనములు ఆసమస్యను బరిష్కరించుటయు మారుగ ఇంకను విషమింపజేయుటకవకాశములున్నవి ఎటుమన పరాధీనత యీయిబ్బందుల నన్నింటిని తలదన్నుచున్నది. ప్రభుత్వవిధానము దేశసౌభాగ్యమును అనుకూలించునదిగాక, పరదేశవాణిజ్యమును ప్రోత్సహించునదైయున్నది మనము వ్యావసాయిక పదార్థముల నెగుమతిజేయుచున్నాము వానికిమనలు గ ప్రపంచమందలి యేదేశమునను అవిఅవి యుండగ సంతరించిన్న యాకారణమున ఉద్యోగవర్గమును, గేటు బ్రిటనుయొక్క అవసరములకు పరిపోగ, ఎక్కుడు త్రొక్కుడుగ నున్నట్టియు, స్వదేశ పరిశ్రమల వినాశకారణములునగు విదేశయంత్ర నిర్మితవస్తువులను మనదేశమునకు దిగుమతి చేసుకొనుచున్నాము

పి. ఎస్. రామచంద్రరావు కారేపల్లి

నాలుగుకాళ్ల కోడిపిల్ల

పసుమర్రు (కృష్ణా), సెప్టంబరు ౩౦.—

ఇచ్చట నాలుగుకాళ్లను కలిగియున్న కోడిపిల్లయొకటి పుట్టెను దీనిని చూచుటకు అనేకమంది యిచ్చటకు వచ్చుచుండిరి ఇది బాగుగనే నడచుచుండెను చూపరులకందరకును ఆశ్చర్యమును కల్పించుచుండెను.

ఆంధ్రపత్రిక

ఈస్టుయిండియా కంపెనీ పాలనలో

బందోబస్తు చరిత్ర

చంద్రిక విద్యార్థి

ఈస్టుయిండియా కంపెనీపరిపాలన యందలి బందోబస్తుచరిత్ర వ్రాయుటకుముందు మొఘలు సామ్రాజ్యమునందు భూమిశిస్తులను వసూలు గావించుపద్ధతిని క్లుప్తముగా తెలుపుట అవసరము. మొఘలుపరిపాలనలో రాష్ట్ర (Province) అధికారిని, నాజిం (Nazim) యనియు. అతని సహాయకారి దీవాన్ (Dewan) యనియు పిలువబడుచుండిరి. నాజిం పరిపాలనక్రింద ఫౌజ్దారి (Criminal) పోలీసు శాఖలును దీవాన్ పరిపాలనక్రింద దీవాని (Civil) మరియు మాల్గుజారి (Revenue) శాఖలును ఉండెను.

మొగలుల పరిపాలనయందు దేశమంతయు పర్గణాలుగా విభజింపబడి పర్గణాయందలి ఆర్థిక బాధ్యతవహింపక జమీందారుడు నియమింపబడియుండెను. కొన్ని పర్గణాల సమూహము సర్కారు (Sarkar) అను నామము. జమీందారుని ఆర్థిక సంబంధము నియమానుసారముగా నుండునట్లు గాచుటకు ప్రతిసర్కారునందు కనుంగో (Kamungo) యను యధికారియు నియమింపబడియుండెను. ఇతడు భూమిశిస్తులను నియమవిరుద్ధముగా నుండనీయక భూమికొలతల (survey) ను సరిగనుండునట్లు జూచుచు రైతులహక్కులను గాపాడుచుండెను.

ఇది శిస్తు వసూలు గావించు సాధారణపద్ధతి కాని, ఎక్కువశిస్తు వసూలు గావించుకొనుటకై రాజులు కొన్ని అసాధారణపద్ధతులగూడ నవలంబించుచుండిరి. జమీందారులను [illegible] జిల్లాలయందు శాంతిగా నుంచుటకై కొన్ని ఉద్యోగులు నియమింపబడుచుండిరి. వీరిలో పలువురు పరదేశమునుండి ధనార్జనోద్దేశ్యముతో వచ్చి కొంతడబ్బు నజరానాగానిచ్చి ఉద్యోగములు సంపాదించుకొనినవారు. వీరికి దేశమునం దెక్కువ కాలముండు [illegible] లేనికారణమున శిస్తువసూలు గావించుటయం దెక్కువ క్రూరత్వము [illegible]. అందుచే స్వాధికులైన హిందూ జమీందారులనుగూడ ఈ కార్యమునకై నవాబులు ఉపయోగించుచుండిరి.

జమీందారుల విషయమై కొంత చెప్పవలసియున్నది. వీరు వివిధతరగతుల ప్రాముఖ్యతగలవారు. హిందూరాజులును [illegible] ప్రతినిధులు మొదలుకొని మొగలు చక్రవర్తిచే సనదు బొందిన సామాన్యరైతులవరకుగూడ జమీందారులుగా నియమింపబడుచుండిరి. వీరెల్లరైనను వసూలు గావించిన శిస్తులో కొంతభాగము ప్రభుత్వమునకు చెల్లింపవలసినవారై యుండిరి. రైతు పద్దు వసూలు గావించి ప్రభుత్వమునకు చెల్లించవలసినది పోగా మిగిలిన మొత్తమును స్వయముగా ననుభవించ నధికారముగలవారై యుండిరి. రైతు జమీందారునకు చెల్లించు భూమిశిస్తేగాక అబువాబులను నామములచే కొన్ని అసాధారణ మొత్తములనుగూడ జమీందారునికి చెల్లింపవలసిన నిర్బంధముండెను. ప్రభుత్వపు ఆర్థికహక్కులను గాపాడుటకు కనుంగో యధికారి నియమింపబడి జమీందారుల లెక్కలను పరిశీలించుచుండెను. రైతుల హక్కులు గ్రామాధికారియగు పట్వారిచే గాపాడబడుచుండెను. పట్వారికి ప్రతిఫలము గ్రామమునుండియే లభించుచుండెను. ఒకవైపు ప్రభుత్వహక్కులను కనుంగో యధికారి రక్షణక్రిందను వేరొకవైపు గ్రామరైతుల హక్కులు పట్వారీరక్షణక్రింద నుండుటవలన ఆర్థికనిర్మాణము మిక్కిలి [illegible] యైనను ఎక్కువశిస్తు వసూలు గావించుకొను దురాశ ఈనిర్మాణమునకు [illegible]. అన్నివైపుల రైతు ఆర్థికనష్టమునకు గురిగావింపబడెను.

వారన్ హేస్టింగ్సు వరకు కంపెనీవారి శిస్తువసూలు గావించుపద్ధతులు

ప్రథమమున కంపెనీవారిచే గావింపబడిన తప్పులను విమర్శించుట ఇంగ్లీషు [illegible]లకే యాచారమైపోయినది. గాని ఆతప్పులేమియును ఆర్థికపరిస్థితులను [illegible] గావింపవలసియుండెను. ఈవిషయము [illegible] గూడను. ౧౭౬౫ సంవత్సరమునందు కలకత్తా [illegible] స్థాపింపబడెను. కంపెనీకి [illegible] ప్రదేశమున జమీందారి [illegible] ౧౨౦౦౦౦ లు [illegible] ప్రదేశమునందు న్యాయవిచారణ గావించునధికారముగూడ కంపెనీ కధికారము [illegible] కౌన్సిలు (Council) సభ్యులలో నొకరియాధీనమునం దుంచబడెను. మీరుఖాసిం, బెంగాలునవాబుగా జేసినందులకు, కంపెనీవారికి [illegible] పరగణాలు లభించుట, యభివృద్ధికి రెండవ ప్రోత్సాహము [illegible] శిస్తు, విషయమై [illegible]క, రిపోర్టు, తయ్యారు గావింపబడెను. రైతులనుండియైనను జమీందారులనుండియైనను శిస్తువసూలు గావింపబడక ౧౭౬౫ సంవత్సరమున, వేలముపద్ధతి నవలంబింపబడి ఎక్కువమొత్తము లనిచ్చువారికి మూడుసంవత్సరములకై భూములు యిచ్చివేయబడెను. ఈవిచిత్రపద్ధతి మిక్కిలి కష్టములు పాలుజేసి. రైతు, జమీందారు, ప్రభుత్వము యుగ్గురిలో నొక్కరికిగూడా లాభము చేకూర్పజాలకపోయెను. మీరుజాఫరు రాజ్యచ్యుతుడు కంపెనీచే గావింపబడి అతని స్థానమున, మీరుఖాసిం నుంచబడెను. ఈకార్యమునకు ప్రతిఫలముగా మీరుఖాసిం నుండి కంపెనీవారు, బర్ద్వాన్, మిడ్నాపూరు, మరియు చిట్టాగాంగుజిల్లాలను బొందిరి. ఈజిల్లాలయందు శిస్తు వసూలు గావించునందులకును, న్యాయపరిపాలన గావించునందులకొక యధికారి నియమింపబడెను.

కంపెనీ యధికారము క్రిందికివచ్చిన ప్రదేశము, [illegible] గానుండి శిస్తువసూలు గావించు సమస్య అలక్షితముగానుండెను. కంపెనీకి డబ్బు అత్యంతావసరముగానుండెను. కావున గవర్నరు మరియు కౌన్సిలు [illegible] పుటికిని మిక్కిలి నష్టదాయకమగు వేలముపద్ధతినే యవలంబించి ఎక్కువమొత్తము నిచ్చువారికి భూములనిచ్చివేసిరి. ఈపద్ధతియందుండు లోపములు [illegible] విపులముగా [illegible]. అసాధారణ గొప్పమొత్తములు జమీందారులు [illegible] నిరాకరించిన, భూమినుండి వారిని బలవంతముగా వేరుజేసి అట్టిమొత్తముల నియ్యనంగీకరించిన అపరిచితవ్యక్తులకు భూములనిచ్చిరి. వీరికి భూములపై శాశ్వతప్రేమలేని కారణముచే సాధ్యమైనంతయెక్కువ తమకాలమునందే యనుభవింప ప్రయత్నము గావించుటచే జిల్లాలన్నియు నాశనము జెందెను.

పై నుదహరింపబడిన లోపములను సవరించు యుద్దేశముతో ౧౭౬౯ సంవత్సరమున డైరక్టర్సు కంట్రోలింగు కౌన్సిల్సు అఫ్ రెవెన్యూ అను నియమములతో నొకటి మూర్షిదాబాదుయందును, ఇంకొకటి పట్నాయందును రెండుసంఘములను స్థాపించి భూమిశిస్తు వసూలుపై తనిఖీజేయునందులకు, సుపర్వైజర్సు యను ఆంగ్లేయాధికారులు నియమింపబడిరి. ఈచికిత్స రోగమునకంటె యెక్కువ నష్టదాయకమై పరిణమించెను. ఈ ఆంగ్లేయాధికారులు కంపెనీకిజెందిన యుద్యోగులు వీరికిగూడా ప్రత్యేకవర్తకములుండెను. వీరు తమపదవివలన గలిగిన యధికారములు, పలుకుబడిని స్వలాభమునకే యుపయోగించిరి. పరిస్థితులీవిధముగ నుండుకాలమునందు దేశము ప్రజల ఆర్థికసంపత్తి క్షీణించుచుండెను. ప్రజలు కష్టజీవనమునందున దారిద్ర్య పరంపరలు దినదినాభివృద్ధి జెందుచుండెను. ౧౭౭౦ సంవత్సరమున బెంగాలు దేశమున సంభవించిన క్షామము, పరిస్థితులను [illegible] చెప్పనక్కరలేదు. ఈకరువు, అంధకారముగ ప్రజలను మృత్యుముఖమునకు జేర్చెను, జనసంఖ్యలో మూడవభాగము మరణించెను. [illegible] గావించిన, క్లైవు నిర్మాణింపబడిన ద్వంద్వపరిపాలనా పద్ధతి, ఎంత లోపభూయిష్టమైయుండెనో [illegible].

వారన్ హేస్టింగ్సు పరిపాలన కాలము

వారన్ హేస్టింగ్సు కంపెనీ ఉద్యోగమునందు మిక్కిలి చిన్నపదవినుండి, ముర్షిదాబాదుయందలి రెసిడెంటుపదవి వరకు స్వంతకృషిచే యభివృద్ధిజెందెను. అతడు ౧౭౭౨ సంవత్సరమున బెంగాలుగవర్నరుగ నియమింపబడినసమయమున కంపెనీవారికి మాల్గుజారీ సమస్యలలో [illegible] విశ్వాసము లేకుండెను. ఈగవర్నరు [illegible] క్రిందనుదహరింపబడిన సంస్కరణలు గావించెను.

౧ ప్రతిజిల్లాయందును పర్యటనము గావించి, భూమ్యాదాయపరిస్థితులను విమర్శించినందులకొక సంఘమును ఏర్పరచెను. [illegible] స్వయముగా సభ్యత్వము వహించెను.

౨ సూపర్వైజర్సునకు బదులు కలెక్టర్లు నియమింపబడిరి. అదివరకు నాయబుదివానుగా నున్న మహమ్మదు రెజాఖాను [illegible] నిరోధించెను. [illegible] కర్తవ్యములను నిర్వహింపవలసినవిధులు గావింపబడెను. ఈమార్పు నామమాత్రమే [illegible] శిస్తు వసూలు గావింపవలసియుండెను. ప్రభుత్వము [illegible] ఆర్థికబాధ్యత వహించెను. కాని, కలెక్టర్లు, సుపర్వైజర్లకంటెను ఎక్కువనిరంకుశులైరి. కలక్టరుకుమారుగా రాష్ట్రీయసంఘములు, కలకత్తా, పాట్నా, ముర్షిదాబాదు బర్ద్వాన్ ఢక్కా మరియు దీనాజపూర్లయందేర్పరుపబడెను. ఈ సంఘములు స్థానికోద్యోగుల ద్వారా శిస్తువసూలు గావించుపద్ధతి నవలంబించెను. ముర్షిదాబాదు మరియు పాట్నాయందలి సంఘములు రద్దుచేయబడి మాల్గుజారి యధికారమంతయును కలకత్తాసంఘమునందు కేంద్రీకరింపబడి ఖజానా ముర్షిదాబాదునుండి కలకత్తాకు మార్చబడెను. [illegible] కలకత్తా పట్టణమును వర్తకకేంద్రముగా స్థాపించి హేస్టింగ్సు కలకత్తాను భారతదేశపు రాజధానిగా స్థాపించెను.

ఎక్కువశిస్తు వసూలు గావించుటయే నిజమైనకారణము [illegible], మాల్గుజారిశాఖయందేమియు [illegible] విదితమాయెను. రాష్ట్రీయసంఘములు ఎంత శ్రమపడినను గొప్పమొత్తములు వసూలుగాక నిలిచిపోయెను. కావున ౧౭౮౧ సంవత్సరమున రాష్ట్రీయసంఘములు నిర్మూలింపబడి, తిరిగి కలెక్టర్లు నియమింపబడిరి. వీరు భూములను తిరిగి వేలము గావించి, ఎక్కువమొత్తము లిచ్చినవారికి నిచ్చిరి. కలకత్తాయందలి [illegible] గా నేర్పడినసంఘము [illegible].

కావున వారన్ హేస్టింగ్సుకాలమున శిస్తువసూలుపను సమస్య పరిష్కరింపబడజాలకపోయెను.

(౩) తీవ్ర పరిశీలనానంతరము [illegible] సంవత్సరములకై నిర్ణయింపబడెను. భూమి వేలము వేయబడి ఎక్కువమొత్తము నిచ్చినవారికి [illegible] జమీందారునుండి భూము లొసంగబడెను.

వారన్ హేస్టింగ్సు జమీందారులనుండి రైతులను రక్షించుటకై జమీందారులను, రైతులకు లిఖితపూర్వకమైన [illegible] నిర్బంధము గావింపబడెను.

వారన్ హేస్టింగ్సు కార్యనిర్వహణ [illegible] ఇతని పరిపాలనమునందు [illegible] కలెక్టరుల ప్రత్యేక వర్తక [illegible] మిక్కిలి [illegible] శిస్తువసూలు గావించుపద్ధతి యభివృద్ధిజెందిన [illegible] భేదము గలుగలేదు.

౧౭౭౨ సంవత్సరమునుండి యారంభింపబడిన ఐదుసంవత్సరముల శిస్తునిర్ణయపద్ధతి [illegible] జీవితాంతము వరకు [illegible] వారన్ హేస్టింగ్సు సూచించెను. ఈతని ప్రతిపాదనను ఫిలిప్ ఫ్రాన్సిసు దీనిని శాశ్వతముగా నుంచవలెనని యభిప్రాయపడెను. కాని డైరక్టరు సంఘమీ యుద్దేశమును సూచనలలో నేదియు యంగీకరించలేదు. అటుపిదప కొన్ని సంవత్సరములవరకు వార్షిక వేలములు గావింపబడెను. [illegible] కంపెనీవారి అవసరములను సంపూర్తించుటకులను జమీందారులు రైతులు గొప్ప కష్టపరంపరకు గురియైనరనుట అతిశయోక్తి గాదు.

వారన్ హేస్టింగ్సు జమీందారులకు గౌరవప్రదమైన స్థానము నొసంగపోవుటయు, [illegible] రెవిన్యూపద్ధతి జయము గాంచని ముఖ్యకారణము. కంపెనీయొక్క [illegible] అవసరములను సంపూర్తించుటకులను ఎక్కువమొత్తముల నేవిధముగనైన వసూలు గావించుపద్ధతి యితని ముఖ్య లక్ష్యమునుండెను. [illegible] (బ్రిటిషుఇండియా) యను గ్రంథముయొక్క [illegible] క్రింద నుదహరింపబడిన విధముగ వ్రాసియున్నారు.

"కంపెనీ ధనార్జనోద్దేశ్యముచే ఆపరిపాలనమునందు ప్రజల మేలును దృష్టియందుంచుకొనలేదు. ఈ యుద్దేశ్యము నెరవేర్చుటకు [illegible] పరిపాలనాధికారులు, ప్రజల, జమీందారుల, [illegible] రైతులయందలి హక్కులను [illegible] గావించిరి, ప్రజల ఆర్థికపరిస్థితులను గమనించిన, వారన్ హేస్టింగ్సు పరిపాలనము [illegible] గాదు."

REG No. N 45

Reg No M 2185

22



Printed and publi... Ramakrishna Reddy at the Golkonda Power Press, Hydarabad Editor K. Baljrishna Reddy